నమస్తే తెలంగాణ

ఆదిలాబాద్

వాతావరణం
గరిష్ఠం 29.5^{0}
కనిష్ఠం 7.5^{0}

బుధవారం 3, జనవరి 2018 ntnews.com ntadilabad.com పేజీలు : 16



వీసీలో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

భూ సేకరణ పకడ్బందీగా చేపట్టాలి..

- ఖర్చు వివరాలు అందజేయాలి
- కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రిన్సిపల్ సెక్రెటరీ జోషి

3 లో..

3



ప్రాజెక్టు రెక్కలు

- ఏఎన్‌ఎంలకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు
- ప్రజల చెంతకు సర్కారు వైద్యం
- జిల్లాలో 230 మందికి ప్రయోజనం

ప్రభుత్వ వైద్యం మారుమూల ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. జిల్లాలో పనిచేసే ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనాలను అందజేయాలని నిర్ణయించింది. బస్సు సౌకర్యం సరిగా లేని ఇతర ప్రైవేటు వాహనాలు కూడా వెళ్లలేని ప్రాంతాలకు బైకులపై వైద్య సిబ్బంది వెళ్లి రోగులకు సేవలు అందించే వీలు కలుగుతుంది. 'ప్రాజెక్టు రెక్కలు' పేరిట సబ్సిడీపై బైకులను అందజేసేందుకు చర్యలు తీసుకుంటోంది. జిల్లాలో ఉన్న 230 మంది ఏఎన్‌ఎంలకు ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరనుంది. దరఖాస్తు చేసుకున్న వారికి కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ నుంచి రూ. 10 వేల సబ్సిడీ, కలెక్టర్ నిధుల నుంచి రూ. 10 వేలు, వివిధ ద్విచక్ర వాహనాలు కంపెనీలు సైతం రూ.4 వేల వరకు ధర తగ్గించి అందించనున్నాయి. జిల్లాలో ఇప్పటి వరకు 101 మంది ద్విచక్ర వాహనాల కోసం దరఖాస్తు చేసుకున్నారని జిల్లా వైద్యాధికారి రాజీవ్‌రాజ్ తెలిపారు. జిల్లాలో వైద్యసేవలు మరింత మెరుగు పడతాయని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

-ఆదిలాబాద్, నమస్తే తెలంగాణ ప్రతినిధి



సంప్రదాయ నృత్యం చేస్తున్న తొడసం వంశ పీఠాధిపతి ఖమ్ము పటేల్

ఆదివాసీల సంస్కృతిని భావి తరాలకు అందించాలి..

- ఖాందేవ్ జాతర ప్రారంభం
- నువ్వుల నూనె తాగిన తొడసం ఆడపడుచు
- తొలిరోజు పూజల్లో పాల్గొన్న ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ

9

పుష్యమాసం పౌర్ణమి సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండలంలోని ఖాందేవ్ జాతర ప్రారంభమైంది. సోమవారం అర్ధరాత్రి మహా పూజతో ప్రారంభమైన జాతర 15 రోజుల పాటు కొనసాగనుంది. మంగళ వారం ఉదయం తొడసం వంశీయులు ఆరాధ్యదైవమైన ఖాందేవ్‌కు సంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొడసం వంశీయుల ఆడపడుచు అనవంతుబాయి రెండు కిలోల నువ్వుల నూనె తాగింది. నూనె తాగడంతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటారని వంశం పీఠాధిపతి తొడసం ఖమ్ముపటేల్ తెలిపారు. కార్యక్రమానికి హాజరైన ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ.. ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలు భావితరాలకు అందించేలా కృషి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఆలయ అభివృద్ధి విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్తానని, వచ్చే జాతర వరకు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని చెప్పారు.

-నార్నూర్

సమస్య పరిష్కారానికి కృషి

- ఇరువర్గాలు సంయమనం పాటించాలి
- ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- మంత్రి జోగు రామన్న
- ఖానాపూర్‌లో పార్టీ కార్యాలయం ప్రారంభం

3, 16

ఆదివాసీలు, లంబాడీల సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకొంటున్నామని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్‌లో మంగళ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కుమ్రం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో తాను పర్యటించినప్పుడు ఆదివాసీల ఆందోళనలో మావోయిస్టులు ఉన్నారని అన్నట్లు ఓ పత్రికలో తప్పుడు కథనం వచ్చిందని, దీంతో వారు తన దిష్టిబొమ్మను దహనం చేయడం ఆవేదన కల్గించిందని అన్నారు. ఆ పత్రికపై పరువునష్టం దావా వేస్తామని మంత్రి తెలిపారు. అంతకు ముందు ఆయన పట్టణంలోని ఖానాపూర్‌లో టీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం గరీబ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. తాను 25 సార్లు రక్తదానం చేశానని అన్నారు.



ఖానాపూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి జోగు రామన్న

బేల్సరి రాంపూర్‌లో ఒకరి ఆత్మహత్య

భీంపూర్: మండలంలోని బేల్సరి రాంపూర్‌లో ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఉదంతం మంగళవారం ఉదయం వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు భీంపూర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మేస్రం నాగోరావు (42) తన చేనులో పురుగుల మందు తాగి ఆత్మ హత్య చేసుకున్న విషయాన్ని చేనులోకి వెళ్లిన కుటుంబీకులు మంగళ వారం ఉదయం గమనించారు. ఇతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీఆర్వో రాజేశ్వర్ సంఘటన స్థలానికి వచ్చి పంచనామా చేశారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలిం చారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదు. భీంపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రెండు లారీలు ఢీ : పలువురికి గాయాలు

సోన్: మండలంలోని కడ్తాల్ వద్ద మంగళవారం జరిగిన రోడ్డు ప్రమా దంలో లారీ డ్రైవర్, క్లీనర్‌లకు గాయాలైనట్లు ఎస్సై ప్రేందీప్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... మధ్యప్రదేశ్ నుంచి నిజామా బాద్ వెళ్తున్న లారీ, ఆగ్రా నుంచి కర్నూల్ వైపు వెళ్తున్న మరో లారీ ఓవర్ టేక్ చేయబోయి నిజామాబాద్ వెళ్తున్న లారీని ఢీకొట్టడంతో పక్కకు పల్టీలు కొట్టడంతో అందులో ఉన్న డ్రైవర్, క్లీనర్‌లకు గాయా లయినట్లు ఎస్సై తెలిపారు. వెంటనే వీరిని నిర్మల్ ఏరియా దవాఖా నకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తు న్నట్లు తెలిపారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలే



పాత బస్టాండ్‌లో ట్రాఫిక్ లైన్ ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ ఎస్సై

నిర్మల్ కల్చరల్ : ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో పాత బస్టాండ్ ప్రాంతంలో వాహనాల రద్దీతో ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడడంతో ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు ప్రత్యేక లైన్‌ను ఏర్పాటు చేశారు. వాహన దారులు సెంట్రల్ పార్కిం గ్‌లోనే తమ వాహనాలను నిలుపాలని నో పార్కింగ్‌లో వాహనాలను నిలిపితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

షార్ట్ సర్క్యూట్‌తో కొట్టం దగ్ధం



పిప్పల్‌కోటిలో దగ్ధమైన పశువుల కొట్టం

భీంపూర్ : మండలంలోని పిప్పల్‌కోటిలో మంగళవారం తెల్లవారు జామున పెద్ద అగ్ని ప్రమాదం తప్పిపోయింది.వివరాలు..మంగళ వారం తెల్లవారు జామున 3 గంటల ప్రాంతంలో అంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో అల్లా బకాష్ అనే రైతుకు చెందిన పశువుల కొట్టం నుంచి అగ్ని కీలలు రావటం గమనించిన వారు అందరినీ అప్రమత్తం చేశారు. బిందెలు, డ్రమ్ములతో నీళ్లు పోసి మంటలను అదుపులోకి తెచ్చారు. అయితే ఆ లోపే కొంత నష్టం జరిగిపోయింది. కొట్టంపైన ఉన్న ఎండుగడ్డికి పైనున్న విద్యుత్ తీగలతో షార్ట్ సర్క్యూట్ మూలంగా మంటలయ్యాయి. తద్వారా వ్యాపించిన అగ్నికీలల్లో అరక వస్తువులు, స్ప్రే పంపులు, నొజళ్లు తదితరాలు కాలిబూడిదయ్యాయి. ఈ రైతు ఆ రోజు యాదృచ్ఛికంగా మరో స్థలంలో కట్టివేయటంతో ఆ మూగజీవాలు ప్రమాదం నుంచి బయటపడ్డాయి. గ్రామస్తులు సకా లంలో స్పందించటంతో ఆ రాత్రి వేళ పిప్పల్‌కోటికి పెద్ద అగ్నిప్ర మాదం తప్పిందని సర్పంచ్ జాదవ్ ప్రేమలత, ఎంపీటీసీ గడ్డం పద్మ అన్నారు. ఇదిలా ఉంటే బాధితుడి ఫిర్యాదు మేరకు తహసీల్ అధికా రులు, పోలీసులు, విద్యుత్ శాఖ సిబ్బంది పంచనామా చేశారు. మొత్తంగా నష్టం రూ.50 వేల వరకు ఉంటుందని అంచనా వేశారు.

రెండేళ్ల వివాదానికి తెర

సామరస్యంగా సమస్య పరిష్కారం

నర్సాపూర్ (జి): ఐక్యమత్యంగా ఉంటే గ్రామాభి వృద్ధి సాధించవచ్చని ఎస్సై రాంనర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రెండు సంవత్సరా లుగా ఇరువర్గాల మధ్య కొనసాగుతున్న వివాదా నికి ఎస్సై, తహసీల్దార్ నర్సయ్య మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సామర స్యంగా పరిష్కరించారు. వివరాల్లోకి వెళితే.. ప్రార్థన మందిర నిర్మాణానికి సంబంధించి ఇరువ ర్గాల మధ్య కొనసాగుతున్న వివాదాన్ని గ్రామస భలో పెద్ద మనుషుల సమక్షంలో సమస్యను పరి ష్కరించారు. ప్రార్థన మందిర ఏర్పాటుకు గ్రామ స్తులకు ఎలాంటి అభ్యంతరం లేదని తీర్మానిం చారు. నర్సాపూర్ (జి) ఎల్లప్పుడు లౌకిక వాదా నికి లోబడి ఉంటుందని, కలిసి మెలిసి ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేస్తామని ఇరువర్గాల ప్రజలు తెలిపారు. అనంతరం మిఠాయిలు పంచుకు న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండ్ర రేఖ రమేశ్, ఈవో అజీజ్‌ఖాన్, ఏఈవో అక్షయ్‌కు మార్, కారోబార్ చిన్నయ్య, బీజేపీ జిల్లా కార్యదర్శి బర్కుంట నరేందర్, గంగారాం, చిన్న రామయ్య, ఉప సర్పంచ్ రహీజ్ ఖాన్, ఆసీఫ్, నరేందర్ తది తరులు పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో మాట్లాడుతున్న ఎస్సై రాంనర్సింహారెడ్డి

మాంసం దుకాణాల్లో మున్సిపల్ అధికారుల తనిఖీలు

నిర్మల్ టౌన్ : నిర్మల్ జిల్లా కేంద్రంలోని వివిధ వ్యాపార సముదాయాల్లో మాంసం చికెన్ విక్రయిస్తున్న దుకాణాలను మంగళవారం నిర్మల్ శానిటరీ ఇన్స్‌స్పెక్టర్ మురారి ఆధ్వ ర్యంలో హెల్త్ అసిస్టెంట్ సుధాక ర్‌రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మాంసం దుకా ణాల వద్ద ఈగలు, దోమల బెడ దను నివారించాలని ఆరోగ్యకర మైన మాంసాన్ని విక్రయించా లని వారు విక్రయదారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొ న్నారు.



దుకాణాలను తనిఖీ చేస్తున్న మున్సిపల్ అధికారులు



ప్లాస్టిక్‌ను స్వాధీనం చేసుకున్న మున్సిపల్ అధికారులు

ప్లాస్టిక్ దుకాణాలపై...

పట్టణంలోని వివిధ మార్కెట్లో నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ దుకాణాలపై మున్సిపల్ అధికారులు మంగళవారం దాడులు నిర్వహించారు. మయూరి హోటల్‌లో నిబంధన లకు విరుద్ధంగా నిల్వ చేసి ప్లాస్టిక్‌ను స్వాదీనం చేసుకు న్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది నాయకులు ఫయాజ్, సంజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమంగా తరలిస్తున్న కలప పట్టివేత

సారంగాపూర్ : మండలంలోని నాగాపూర్‌తండా వద్ద అక్ర మంగా నిలువ ఉంచిన కలపను మంగళవారం ఫారెస్టు అధికా రులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉండగా... నాగాపూర్‌తం డాలో గుర్తుతెలియని వ్యక్తులు ఊరుబయట పెంటకుప్పల్లో 26 టేకు దుంగలను దాచి ఉంచిన విషయం ఎఫ్ఎస్‌వో ఖాదీర్, ఎఫ్‌బీవో అన్నపూర్ణలకు తెలియడంతో అక్కడి వెళ్లి పట్టుకు న్నారు. పట్టుకున్న కలప విలువ రూ. 1.20లక్షలు ఉంటుందని ఫారెస్టు అధికారులు తెలిపారు. ఎవరైన కలపను అక్రమంగా తరలిస్తే కేసులు నామోదు చేస్తుమన్నారు. ఎఫ్ఆర్‌వో ఇదాత్ అలీ ఆదేశాల మేరకు ఈ కలపను పట్టుకున్నట్లు చెప్పారు.



ఫారెస్టు అధికారులు పట్టుకున్న కలప

108 అంబులెన్స్‌లో ప్రసవం



అంబులెన్స్‌లో తల్లి, బిడ్డలు

నేరడిగొండ : మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన తర్నం బి గ్రామానికి చెందిన సిడాం మధుబాయి మంగళవారం 108 అంబులె న్స్‌లో ప్రసవించినట్లు అంబులెన్స్ పైలట్ శ్రీనివాస్, ఈఎంటీ గంగాధర్ తెలిపారు. తర్నం (బి)లో గర్భిణి నొప్పులతో బాధపడుతుందన్న సమా చారం ఇచ్చారు. దీంతో వెంటనే గ్రామానికి చేరుకుని తిరిగి దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో కుప్టి వద్ద ప్రసవించింది. దీంతో ఆమెకు మగబిడ్డ జన్మించాడు. అనంతరం తల్లి, పాపను నేరడిగొండ వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరిశీలించి తల్లీ బిడ్డలు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలి పారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు సరైన సమయంలో స్పందించినందుకు అంబులెన్స్ సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

అదృశ్యమైన వ్యక్తులను అప్పగించిన పోలీసులు

కడెం : మండలంలోని చిట్యాల్ గ్రామానికి చెందిన మంగే తిరు మల-వెంకటరమణ దంపతుల కొడుకు మంగే సిద్ధకిశోర్ (3), కూతురు మంగే ప్రవంతి (2) తల్లి తిరుమల (వర్ష) (28)లు గత నెల 6వ తేదీన అదృశ్యం కాగా, తిరుమల సోదరుడు బత్తుల శ్రీనివాస్ డిసెంబర్ 30న కడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు మంగళ వారం వారిని పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఏఎస్సై జీ నారాయణ వివరాల ప్రకారం.. గత నెల 6న దవాఖానకు ఇంటి నుంచి బయలుదేరిన తల్లి పిల్లలు తిరిగి ఇంటికి రాకపోవడంతో వారి ఆచూకీ కోసం వెతికినా లభ్యం కాలేదు. దీంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, వారి ఆచూకి కోసం వెతకడంతో తిరుమల వారి స్వగ్రామమైన నెల్లూ ర్‌కు వెళ్లి తిరిగి వచ్చి, నిర్మల్‌లోని హాస్టల్‌లో తన పిల్లలతో కలిసి ఉంటూ పని చేస్తుందని తెలుసుకొని మంగళవారం వెళ్లి పట్టు కొచ్చి స్థానిక పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యుల సమక్షంలో అప్పగించినట్లు ఏఎస్సై జీ నారాయణ తెలిపారు.

మందుల దుకాణంలో చోరీ

కడెం : మండల కేంద్రంలోని శ్రీ గణేష్ మెడికల్ షాపులో సోమవారం రాత్రి దొంగలు పడి రూ.10 వేల నగదును అపహరించినట్లు మెడి కల్ నిర్వాహకుడు సత్యం ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై నారా యణ మంగళవారం తెలిపారు. ఈ మేరకు విచారణ చేపట్టినట్లు వెల్లడించారు.

టూటౌన్ ఎస్సైకి ఉద్యోగోన్నతి



సీఐగా ఉద్యోగోన్నతి పొందిన శ్రీనివాస్

ఆదిలాబాద్ అర్బన్/ నమస్తే తెలంగాణ : జిల్లా కేంద్రంలోని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఐగా పనిచేస్తున్న నర్సింగోజు శ్రీనివాస్‌కు సీఐగా ఉద్యోగోన్నతి లభించింది. ఎస్సైగా శ్రీని వాస్ గతంలో ఉమ్మడి జిల్లాలో తాండూర్, మాదారం, బోథ్, ఆదిలాబాద్ వన్ టౌన్, సారంగాపూర్, ఇంద్రవెల్లి, ఆదిలాబాద్ టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిం చారు. కాగా.. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల జిల్లాలో పలువురు ఎస్ఐలకు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఉత్త ర్వులు జారీ చేయగా.. ఇందులో నర్సింగోజు శ్రీనివా స్‌ను సీఐగా గోదావరిఖని టూటౌన్ ఎస్‌హెచ్ వోగా బదిలీ చేశారు. పోలీసు అసోసియేషన్ ప్రతినిధులు, పోలీసు సిబ్బందితో పాటు పలు వురు అధికారులు అభినందించారు.

ఆదివాసీలు అంటే గౌరవం : మంత్రి రామన్న

ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో గత నెల 28న తన పర్యటన సందర్భంగా ఆదివాసీల ఆందోళనల వెనుక మాజీ మావోల హస్తం ఉందని ఓ పత్రిక తప్పుడు కథనాన్ని ప్రచురించిందని, తాను అసలు ఆ విషయాన్ని మాట్లాడనేలేదని రాష్ట్ర బీసీ సంక్షేమ, అటవీ పర్యావరణ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్‌లో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి రామన్న మాట్లాడారు. ఆ పత్రికలో వచ్చిన తప్పుడు వార్త కారణంగా ఆదివాసీలు తన దిష్టిబొమ్మలను దహనం చేస్తున్నారని, ఇందుకు తాను చాలా బాధపడుతున్నట్లు మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కథనం వెనుక కొందరు రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని, వారి లబ్ధి కోసం తనపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మంత్రి తెలిపారు. తప్పుడు కథనం ప్రచురించిన ఆ పత్రికపై పరువు నష్టం కేసు వేస్తానని మంత్రి అన్నారు. ఆదివాసులంటే తనకు చాలా గౌరవం ఉందని, జిల్లా వాసిగా వారి సమస్యలు తనకు తెలుసన్నారు. వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు. ఇటీవల జిల్లాలో జరుగుతున్న ఆందోళనలపై ఇరువర్గాల నాయకులతో పాటు ఉన్నతాధికారులతో చర్చించామని సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలిపారు.

జిల్లాలోని ఆదివాసీల ఆందోళనలను ప్రభుత్వం అర్థం చేసుకుందన్నారు. కొన్ని రోజులుగా వివిధ ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు జిల్లాలో పర్యటిస్తూ సమస్యలపై ఇరువర్గాల ప్రజలతో చర్చలు జరుపుతున్నారన్నారు. అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. ఇరువర్గాల ప్రజలు శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకునేందుకు కృషి చేయాలని, ఎలాంటి హింసాత్మక చర్యలకు దిగొద్దని మంత్రి కోరారు. ఏజెన్సీలో శాంతిని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ఇందుకు మీడియాతో పాటు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు.



ఆదిలాబాద్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జోగు రామన్న

ప్రాజెక్టు రెక్కలు

- ఏఎన్‌ఎంలకు సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు
- మారుమూల ప్రాంతాలకు వెళ్లేందుకు మార్గం సుగమం
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు

ఆదిలాబాద్ / నమస్తే తెలంగాణ ప్రతినిధి :



పిట్టబొంగరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

సర్కారీ వైద్య సేవలను పేదల దరి చేర్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ప్రాజెక్టు రెక్కలు అనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు వైద్య సేవలు అందించడంతో కీలకపాత్ర పోషించే ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనాలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలోని 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా 129 ఉప కేంద్రాలు ఉన్నాయి.

ఆయా పీహెచ్‌సీలు, సబ్ సెంటర్‌లలోని ఏఎన్‌ఎంలు గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లోని తిరుగుతూ ప్రజలకు అవసరమైన వైద్యం అందిస్తారు. గ్రామాలకు వెళ్లడానికి బస్సులు, ఆటోలు, ఇతర వాహనాలు లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమైన వైద్యం అందించడంలో జాప్యం జరుగుతున్నది. రోగులకు సకాలంలో వైద్యం అందే విధంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించే ఏఎన్‌ఎంలకు ద్విచక్ర వాహనాలను పంపిణీ చేయనున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే వాహనాలతో గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు మెరుగుపడతాయి.

గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి టీకాలు, మందులు ఇచ్చేందుకు రవాణా సౌకర్యాలు ఉండడం లేదు. ఫలితంగా వైద్య సేవల్లో జాప్యం జరుగుతున్నది. ప్రధానంగా గిరిజన గ్రామాల్లో ప్రజలకు విష జ్వరాలు ప్రబలినప్పుడు ప్రాథమిక దశలో వైద్యం అందకపోవడంతో వ్యాధి ముదిరి ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. గ్రామాల్లోని ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రాజెక్టు రెక్కలు పేరుతో సబ్సిడీపై ద్విచక్ర వాహనాలు అందజేస్తున్నది. వాహనాలు అందుబాటులో ఉండడంతో వైద్య సిబ్బంది గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించే అవకాశం ఉంది. వ్యాధులను సైతం ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్సలు చేస్తారు. మెరుగైన వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సమాచారం ఇచ్చి వైద్యులు, ఇతర సిబ్బందితో రోగులకు అవసరమైన వైద్యం అందజేస్తారు.

జిల్లాలో 230 మందికి వాహనాలు..

జిల్లా వ్యాప్తంగా 22 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 129 ఉప కేంద్రాలు, రెండు కమ్యూనిటీ సెంటర్లు, ఐదు పట్టణ ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా 230 మంది ఏఎన్‌ఎంలు ఆయా కేంద్రాల్లో రోగులకు క్షేత్రస్థాయిలో వైద్య సేవలు అందిస్తున్నారు. సిబ్బందికి పంపిణీ చేసే ఒక్కో ద్విచక్ర వాహనానికి కమిషనర్ ఫ్యామిలీ వెల్ఫేర్ నుంచి రూ. 10 వేల సబ్సిడీ, కలెక్టర్ నిధుల నుంచి రూ. 10 వేలు, వివిధ ద్విచక్ర వాహనాలు కంపెనీలు సైతం రూ.4 వేల వరకు ధర తగ్గించనున్నాయి. వివిధ కంపెనీలకు చెందిన వాహనాలను సిబ్బంది కొనుగోలు చేసుకునే అవకాశం ఉండగా మిగితా డబ్బును బ్యాంకుల నుంచి రుణంగా అందజేయనుంది. జిల్లాలోని ఉద్యోగులకు ఐసీఐసీఐ బ్యాంకు ద్వారా రుణాలు అందజేయనున్నట్లు వైద్య శాఖ అధికారులు తెలిపారు.

ప్రతి గ్రామానికి తక్షణ వైద్యం..



జిల్లాలో 230 మంది ఏఎన్‌ఎంలు గ్రామాల్లో పనిచేస్తున్నారు. ఒక్కో ఉద్యోగి పది గ్రామాల్లో వైద్యసేవలను అందజేయాలి. వాహనాలు సమయానికి లేకపోవడంతో ఇబ్బందులు పడాల్సి వస్తున్నది. ప్రభుత్వం పంపిణీ చేసే ద్విచక్ర వాహనాలతో ప్రతి గ్రామంలో పర్యటించి స్థానికులకు అవసరమైన వైద్య సేవలు అందజేస్తారు. వాహనాల కోసం ఇప్పటి వరకు 101 మంది దరఖాస్తు చేసుకున్నారు. అవసమరమైన వారందరికీ ద్విచక్ర వాహనాలు అందించేందుకు చర్యలు తీసుకున్నాం.

- రాజీవ్‌రాజ్, జిల్లా వైద్యాధికారి



బాసర ఆలయ సమాచారం

మంగళ వాయిద్య సేవ	వేకువ జామున 3.30 నుంచి 4 గంటల వరకు
అభిషేకం	ఉదయం 4 నుంచి 5 గంటల వరకు
అలంకరణ	ఉదయం 5 నుంచి 6 గంటల వరకు
మహా హారతి	6 గంటలకు
అక్షరశ్రీకార, కుంకుమార్చన, దర్శనం, పూజలు	ఉదయం 7.30 నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు
మహా హారతి, నైవేద్యం	మధ్యాహ్నం 12.30 గంటలకు
ద్వార బంధనం	ఒంటి గంట నుంచి 2 గంటల వరకు
అక్షరాభ్యాసాలు,కుంకుమార్చన	2 నుంచి సాయంత్రం 6.00 గంటల వరకు
మహా హారతి	: రాత్రి 7.30

పూజా టికెట్ల వివరాలు...

అభిషేకం	రూ. 200 (ఇద్దరికి అనుమతి)
అక్షర శ్రీకారం	రూ. 100
ప్రత్యేక అక్షర శ్రీకారం	రూ. 1000

ముఖ్య ఫోన్ నంబర్లు...

సరస్వతీ దేవస్థాన కార్యాలయం	08752-255550
ఆలయ విచారణ కేంద్రం	08752-255503
ఆలయ ఈవో, సోమయ్య	9491000656

నిధుల ఖర్చు వివరాలు అందజేయాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు

- వీసీలో ప్రిన్సిపల్ సెక్రెటరీ జోషి
- భూ సేకరణ పకడ్బందీగా చేపట్టాలి

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : భూ సేకరణ కోసం కేటాయించిన నిధులు ఖర్చుల వివరాలను అందజేయాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ జోషి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్ర రాజధాని నుంచి మంగళవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో భూ సేకరణ కోసం కేటాయించిన నిధులు, ఆర్థిక సంవత్సరం ముగింపు లోగా.. నిధుల వినియోగ ధ్రువీకరణ పత్రాలను అందజేయాలన్నారు. ఎంత మేరకు భూ సేకరణ జరిగింది..? ఇంకెన్ని నిధులు అవసరం అనే వివరాలను కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. నిధులు అవసరం ఉంటే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు తప్పకుండా అందేలా చూడాలని అన్నారు.

సమావేశంలో కలెక్టర్ డి.దివ్య, ఇరిగేషన్ ఎస్‌ఈ, డీఈ రమణ, ఈఈ సుశీల్, ఆర్డీవో సూర్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

యువకుల సేవలు అభినందనీయం

డిప్యూటీ డీఈవో శ్యాంరావు



మాట్లాడుతున్న డిప్యూటీ విద్యాధికారి శ్యాంరావు



నృత్యం చేస్తున్న విద్యార్థులు

సిరికొండ : యువకుల సేవలు అభినందనీయమని జిల్లా డిప్యూటీ విద్యాశాఖ అధికారి శ్యాంరావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రాథమిక పాఠశాలలో సభా వేదికను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామస్తులు యువకుల సహాయంతో రూ.1.52లక్షలతో సభ వేదికను నిర్మించడం అభినందనీయం అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అన్ని రకాల సహాయసహకారాలు అం దించాలని యువకును కోరారు. ప్రభుత్వం పా ఠశాలలో చదివే విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని అన్నారు. మధ్యాహ్న భోజనంలో సన్నబియ్యం పెడుతుందన్నారు. సంవత్సరానికి రెండు జతల దుస్తులు అందిస్తుందన్నారు.


ఈ కార్యక్రమంలో జిల్లా గెజిటెడ్ సంఘం అజ్మీరా శ్యాంనాయక్, గెజిటెడ్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్ దేశ్‌పాండే, సిరికొండ మండల ఇన్‌చార్జి విద్యాధికారి రాథోడ్ ఉదయ్‌రావు, స్కూల్ కమిటీ చైర్మన్ విజయ, జంగుబాయి, ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు నారాయణరెడ్డి, భోజారెడ్డి, ఎంపీటీసీ పూలతాయి, సర్పంచులు పెంటన్న, శేషారావు, గ్రామస్తులు ఉన్నారు.

లోక్ అదాలత్‌లో సమస్యకు పరిష్కారం

భీంపూర్: భీంపూర్ పోలీసుల ప్రత్యేక శ్రద్ధతో మంగళవారం లోక్ అదాలత్‌లో ఇరువర్గాలు రాజీ పడి సమస్యను పరిష్కారించుకున్నారు. పోలీసు స్టేషన్ రైటర్ దశరథ్ చెప్పిన వివరాల ప్రకారం.. ధనోరా పంచాయతీ పరిధిలోని గుంజాలలో టేకం అయ్యు , ఆత్రం మహాదేవ్‌కు చెందిన ఇరువర్గాలూ పాత కక్ష్యలతో కొన్నేళ్లుగా గొడవలు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసులు నమోదు చేశారు. ఈ రెండు వర్గాలను ఫ్రెండ్లీ పోలీసు సమన్వయంతో అవగాహన కల్పించడంతో వారు ఆదిలాబాద్ లోక్ అదాలత్‌లో రాజీపడ్డారు.

సంక్షేమానికి ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

సిరికొండ : ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖ శ్యాంనాయక్ అన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని అన్నారు. రైతులకు 24గంటల కరెంటు ఉచితంగా అందిస్తుందన్నారు. కేసీఆర్ చేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శమన్నారు. గడిచిన మూడున్నర సంవత్సరాలల్లో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారని ఆమె పేర్కొన్నారు.అన్ని గ్రామాలకు సీసీ రోడ్లకు నిధులు మంజూరు చేశారని వివరించారు. అర్హులందరికీ డబుల్‌బెడ్ రూం ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ ఉపాధ్యక్షుడు కుమ్ర బాలా జీ, ఇంద్రవెల్లి జడ్పీటీసీ సంగీత, సర్పంచి శ్రావణ్, నాయకులు పాల్గొన్నారు.



మెట్ల పూజలో పాల్గొన్న అయ్యప్ప మాలధారులు

కన్నుల పండువగా మహా పడిపూజ

బజార్‌హత్నూర్ :మండలంలోని గిర్నూర్ గ్రామంలో మంగళవారం అయ్యప్ప స్వామి మహాపడిపూజ కార్యాక్రమం కన్నుల పండుగగా జరిగింది. నియోజక వర్గంలోని బజార్‌హత్నూర్, నేరడిగొండ, బోథ్, గుడిహత్నూర్, ఇచ్చోడ తదితర మండలాల నుంచి అయ్యప్ప మాలధారణ స్వాము లు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలను నిర్వహించారు. అంతకు ముందు ఆదిలాబాద్ గురుస్వామి మేఘరాజ్ శర్మ ఆధ్వర్యంలో మెట్లపూజ నిర్వహించి గణపతి, సుబ్రమణ్యస్వామి నిర్వహించిన అయ్యస్వామి ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి దీపాదూప నైవేద్యాలను సమర్పించారు. స్వామియే శరణం...అయ్యప్ప శరణం అంటు అయ్యప్ప నామస్మరణంతో గ్రామం మార్మోగింది. పూజ కార్యక్రమంలో బంజ హేమంత్ స్వామితో పాటు, అయ్యప్ప మాలధారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఆశ్రమ పాఠశాల హెచ్ఎం



కబడ్డీ పోటిలో తలపడుతున్న ఇచ్చోడ- బజార్‌హత్నూర్ విద్యార్థులు



ఖోఖో ఆడుతున్న బాలికలు

బజార్‌హత్నూర్ : క్రీడలతో శారీరదారుడ్యం, మనస్సుకు ఉల్లాసం, ఉత్తేజం కలుగుతుందని సర్పంచి పెందుర్ భీంబాయి అన్నారు. మండలంలోని జాతర్ల గ్రామ మినీస్టేడియంలో మంగళవారం శ్రీసరస్వతీ శిశుమందిర్ ప్రాథమిక పాఠశాల సంకులస్థాయి(తాలుకాస్థాయి)క్రీడా పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి . ఈ పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ, పాఠశాల అధ్యక్షుడు నాగనాథ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. సర్పంచి మాట్లాడుతూ చదువుకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ రాణించాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలన్నారు. నేరడిగొండ, ఇచ్చోడ, గుడిహత్నూర్, బజార్‌హత్నూర్ మండలాలకు చెందిన విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, అథ్లెటిక్స్ క్రీడల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో జాతర్ల ఆశ్రమ పాఠశాల హెచ్ఎం గోడం చందన్, పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు రాజన్న, గౌరు లింగన్న, జాంసింగ్, ఉపాధ్యాయులు డి.రమ ణ, అంగ శ్రీకాంత్, రాజేశ్వర్, నర్సారెడ్డి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ స్ప్రింక్లర్ సెట్‌లు



స్ప్రింక్లర్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ

బోథ్, నమస్తే తెలంగాణ: రైతులందరికీ స్ప్రింక్లర్ సెట్‌లు అందుతాయని ఎంపీపీ గంగుల లక్ష్మి వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో సరఫరా చేసిన స్ప్రింక్లర్ సెట్‌లను జడ్పీ సభ్యురాలు బండారి సాయమ్మతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ...డీడీ కట్టిన ప్రతి రైతుకు ప్రభుత్వం స్ప్రింక్లర్లు కంపెనీల వారీగా సరఫరా అవుతున్నాయన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.సీఎం కేసీఆర్ నాయకత్వంలో రైతులకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా నిర్వహిస్తున్నారని ఆమె అన్నారు. దీనిలో భాగంగా భూరికార్డుల ప్రక్షాళన, 24 గంటల ఉచిత కరెంట్‌ను అందిస్తున్నారని ఆమె వెల్లడించారు. గోదావరి కంపెనీ సరఫరా చేసిన 52 సెట్‌లను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీంవో అప్పారావ్, ఉద్యానవన శాఖ అధికారి శ్రీనివాస్, హెచ్‌ఈవో సీహెచ్ భూమయ్య, టీఆర్‌ఎస్ రైతు విభాగం అధ్యక్షుడు బొడ్డు శ్రీనివాస్, సోలంకి సత్యనారాయణ, వీడీసీ చైర్మన్ వై. లింగారెడ్డి, బి.శ్రీధర్‌రెడ్డి, రఫీ, రైతులు దివాకర్‌రావ్, ఆకుల శంకర్, నానం నారాయణ, శేఖర్, రమణ పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బజార్‌హత్నూర్ : ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సోం రాంరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని ఎంపీడీవో దుర్గం శంకర్ ఒకప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు తమ తమ ప్రగతి నివేదికలతో సకలంలో హాజరుకావాలని ఆయన సూచించారు.

6 న తాంసిలో...

భీంపూర్: ఈ నెల 6 న తాంసి , భీంపూర్ మండలాలకు సంబంధించి మండల సర్వసభ్య సమావేశం తాంసి మండల పరిషత్‌లో నిర్వహిస్తున్నామని ఎంపీపీ సురుకుంటి మంజుల , ఎంపీడీవో ఆకుల భూమయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశంలో వివిధ అభివృద్ధి అంశాలపై చర్చ జరుగుతుందని వివరించారు. అన్ని శాఖల అధికారులు హాజరుకావాలని కోరారు. సమావేశానికి రాని వారిపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామనిఎంపీడీవో హెచ్చరించారు.

8 నుంచి క్రికెట్ పోటీలు

బోథ్, నమస్తే తెలంగాణ: మండలంలోని పొచ్చెర గ్రామంలో ఈ నెల 8 నుంచి బాడాల రాజ్‌కిరణ్‌రెడ్డి స్మారక తాలూకా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు హనుమాన్ రెడ్డి యూత్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. పాల్గొన దలచిన జట్లు ఈనెల 7 సాయంత్రంలోగా రూ. 500లు ఎంట్రీ ఫీజు చెల్లించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కార్క్ బాల్‌తో పోటీలు ఉంటాయని తెలిపారు. గెలుపొందిన జట్లకు ప్రథమ, ద్వితీయ బహుమతులుగా రూ 10,000, రూ 5555లతో పాటు షీల్డులు అందించనున్నట్లు వివరించారు. వివరాలకు సెల్‌ఫోన్ నంబర్లు 9573866319, 7095896011లలో సంప్రదించాలని సూచించారు.

నేడు తండాలో జాతర

బోథ్, నమస్తే తెలంగాణ: మండలంలోని దేవులనాయక్‌తండాలో జగదాంబదేవి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జాతర జరుగుతుందని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. రాథోడ్ లక్ష్మణ్ మహారాజ్ ఆధ్వర్యంలో ఆలయంలో పూజా కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నేరడిగొండ : మండలంలోని వడూర్ గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో నష్టపోయిన బాధిత కుటుంబాలను నాయకుడు జాదవ్ అనిల్ మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా నాలుగు కుటుంబాలకు బియ్యం, బట్టలు, ఒక్కొక్కరికి వేయి రూపాయల చెక్కును అందించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

- 66 మందికి కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- త్వరలో ఖానాపూర్, ఉట్నూర్ మున్సిపాలిటీలుగా మార్చేందుకు కసరత్తు
- ఎమ్మెల్యే రేఖానాయక్


మహిళలకు చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : ప్రభుత్వం రాష్ట్రంలోని అన్ని వర్గాలను అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నారని ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో సమావేశ మందిరంలో కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకానికి చెందిన 66 మంది లబ్ధిదారులకు ఆమె చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదింటి యువతుల పెండ్లిలకు ఇచ్చే ప్రభుత్వ కానుకే కల్యాణలక్ష్మి , షాదీ ముబాకర్ పథకం అని పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వాలు పేద కుటుంబాల వివాహాలకు సహాయం చేయలేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ 50వేల రూపాయలున్న నగదును ఏకంగా 75వేలకు పెంచారని గుర్తుచేశారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టిసారించారన్నారని వెల్లడించారు. ఖానాపూర్, ఉట్నూర్ మేజర్ గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలుగా మార్చేందుకు కసరత్తు చేస్తున్నారన్నారు. దీంతో ఈ పట్టణాలు మరింత వేగంగా అభివృద్ధి చెందే అవకాశాలున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాథోడ్ విమల, జడ్పీటీసీ వాగ్మారే జగ్జీవన్‌రావు, తహసీల్దార్ మడావి విశ్వనాథ్, ఎంపీడీవో లక్ష్మణ్, సర్పంచి బొంత ఆశారెడ్డి, నాగాపూర్ సర్పంచి హరినాయక్, మాణిక్‌రావు, ఎంపీటీసీలు బెరిగెడి మనోహర్, కందుకూరి రమేశ్, శారద, మోహన్‌సింగ్, రుబినా ఖానమ్, రైతు సమన్వయ సమితి మండల చైర్మన్ అహ్మద్ అజీమొద్దీన్, నాయకులు భూపతి, పంద్ర జైవంత్‌రావు, రవి, చౌకత్, సబిత, పోషవ్వ ఉన్నారు.

ఉట్నూర్‌లో పోలీసుల భారీ కవాతు


కవాతులో పాల్గొన్న ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : ఉట్నూర్ పట్టణంలో మంగళవారం పోలీసుల భారీ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ నుంచి వజ్రా వాహహనంతో పాటు ర్యాపిడ్ యాక్షన్ బెటాలియన్, టీఎస్‌పీఎస్, ఏఆర్ బెటాలియన్ పోలీసులు ఆయుధాలతో కవాతు నిర్వహించారు. వినాయక్ చౌక్, అంబేద్కర్ చౌక్, ఎన్‌టీఆర్ చౌక్ గుం డా వివిధ మారాల్లో పోలీసు స్టేషన్ వరకు నిర్వహించారు. ఏజె న్సీలో 144 సెక్షన్ కొనసాగుతుండడంతో ఉట్నూర్ డివిజన్ కేంద్రంలో ముందస్తుగా బలగాలు అందుబాటులో ఉంచారు. దీంతో ప్రతి రోజూ పోలీసులు పట్టణంలో కవాత్ నిర్వహిస్తున్నారు. 144 సెక్షన్ ముగిసే వరకు పోలీసులు అందుబాటులో ఉంటారని పోలీసు అధికారులు తెలిపారు.


వజ్ర వాహనంతో కవాత్‌లో పాల్గొన్న ప్రత్యేక పోలీసు బలగాలు

కొలాంల అభివృద్ధికి కృషిచేయాలి


మాట్లాడుతున్న సొసైటీ రాష్ట్ర కార్యదర్శి కన్నిబాయి

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : గిరిజనుల్లో అత్యంత వెనుకబడిన కొలాంల అభివృద్ధికి ఐటీడీఏ అధికారులు కృషిచేయాలని తెలంగాణ రాష్ట్ర మహిళా పీవీటీజీ కొలాం డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మడావి కన్నిబాయి అన్నారు. ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లా డారు. కొలాం గిరిజనులు అభివృద్ధికి అమడ దూరంలో ఉన్నారన్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలైన రోడ్డు, విద్యుత్తు, తాగు నీటి వసతులు కరువై ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామాలకు రోడ్డు లేకపోవడంతో కనీసం అంబులెన్స్‌లు రాక సరైన వైద్యం అందక గిరిజనులు మృతిచెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మహి ళలకు చట్టాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించి అభివృద్ధి పర్చేందుకు తెలంగాణ రాష్ట్ర మహిళా పీవీటీజీ కొలాం డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ ఏర్పాటు జరిగిందన్నారు.

దీనిని ఐటీడీఏ ఇన్‌చార్జి పీవో ఆర్వీ కర్ణన్ చేతుల మీదుగా ప్రారంభించినట్లు వెల్లడించారు.తమ ఫోరం తరుపున పలు కార్యక్రమాలు విస్తృతంగా చేపడుతామని ఆమె పేర్కొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మడావి కల్పన, కోశాధికారి మడావి దేవిక, ఆత్రం జానకి ఉన్నారు.

జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలి

నార్నూర్ :ఖాందేవ్ జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలని మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్ డీఎస్పీ ఎస్.డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఖాందేవ్ ఆలయాన్ని ఆయన సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు..జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సహకరించాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణను పరిరక్షిస్తూ జాతరను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆయన తెలిపారు. పర్యవేక్షణలో భాగంగా ఆలయన్ని సందర్శించిన్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సభ్యులతోపాటు ఉట్నూర్ డివిజన్ పోలీసులు పాల్గొన్నారు.


డీఎస్పీని సన్మానిస్తున్న కమిటీ సభ్యుడు తొడసం నాగోరావ్

చిన్నపరిశ్రమలతో మహిళ లకు ఉపాధి


మాట్లాడుతున్న జడ్పీటీసీ జగ్జీవన్‌రావు

ఉట్నూర్, నమస్తే తెలంగాణ : చిన్న పరిశ్రమల ఏర్పాటుతో మహిళలు ఉపాధి అవకాశాలు పెంచుకోవచ్చని జడ్పీటీసీ వాగ్మారే జగ్జీవన్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని నాగాపూర్ గ్రామంలో స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో అగర్‌బత్తిలపై మహిళలకు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు అగర్‌బత్తి, క్యాండిల్ లాంటి వాటిపై మహిళలకు శిక్షణ ఇవ్వడం ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కందుకూరి రమేశ్ సర్పంచి హరినాయక్, ఐకేపీ ఏపీఎం అనిల్, సీసీలు మంజూల, జాడి రాజేశ్వర్, ఆర్‌సెటీ డైరెక్టర్ మంగీలాల్, శిక్షకులు మిశ్ర, ఆశన్న, మల్లయ్య, బాలు, మహిళలు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి తాడు ఆటకు పెండల్ వాడ విద్యార్థులు

జైనథ్: మండలంలోని పెండల్‌వాడ పాఠశాలకు చెందిన విద్యార్థులు రాకేశ్, పొచ్చిరాం జాతీయ స్థాయి తాడు ఆటకు ఎంపికయ్యారు. వీరు ఈ నెల 3 నుంచి 9వ తేదీ వరకు ఢిల్లీలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రాజేశ్ తెలిపారు. వీరు ఎంపికకు శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుడు జె.సాయికుమార్‌ను ఈ సందర్భంగా గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో సర్పంచ్ చుక్కబోట్ల జ్యోతి కిషన్, పాఠశాల చైర్మన్ అనిల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


క్రీడాకారులతో హెచ్ఎం, పీఈటీ

మాజీ ఎంపీపీని పరామర్శించిన ఎమ్మెల్యే

ఇంద్రవెల్లి: వారంరోజులతోపాటు అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీపీ కనక తుకారామ్‌ను ఎమ్మెల్యే రేఖానాయక్ పరామర్శించారు. మంగళవారం సిరికొండ మండలంలోని రామ్‌పూర్ గ్రామానికి సందర్శించడానికి వచ్చిన సందర్భంగా మాజీ ఎంపీపీ అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న ఆమె తుకారామ్ నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందించే విధంగా కృషిచేస్తామన్నారు. ధైర్యంతో ఉండాలని ఆయనకు సూచించారు. ఆమె వెంట టీఆర్ఎస్ మండల నాయకులు తదితరులు ఉన్నారు.

అమలు అంతంతే..!

బాసర : బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ అమ్మవారి ఆలయంలో బయోమెట్రిక్ విధానం అంతంత మాత్రంగానే అమలవుతుందని భక్తులు అంటున్నారు. ఆలయంలో పని చేసే ఉద్యోగులతో పాటు అర్చకులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వర్తించేలా దేవాదాయ శాఖ బయోమెట్రిక్ విధానాన్ని గతేడాది జనవరి ఒకటి, 2017న అమలులోకి తెచ్చింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతోనే ఈ విధానం సక్రమంగా నడువడంలేదు. ఉద్యోగులతో పాటు అర్చకులు, సిబ్బంది సమయ పాలన పాటించాల్సి ఉన్నప్పటికీ కొందరు ఉద్యోగులు పాటించడం లేదని ఆరోపణలు ఉన్నాయి. అనివార్య కారణాలతో ఉద్యోగులకు అరగంట ఆలస్యమైతే అనుమతి ఇచ్చేలా చర్యలు చేపట్టారు. ఆ తరువాత వస్తే సగం దినం మాత్రమే నమోదు చేయాల్సి ఉండగా.. ఆ రోజంతా విధి నిర్వహణలో ఉన్నట్లు రికార్డుల్లో నమోదు చేసుకుంటున్నారు. ఉద్యోగులు విధులు ముగించుకుని ఇంటికి వెళ్లే ముందు వేలి ముద్రలు వేయాల్సి ఉన్నప్పటికీ కొందరు పాటించడం లేదు. గతంలో ఓ పూజారి విధులకు రాని దినాల్లో అప్పటి ఈవో రమణమూర్తి గైర్హాజరు వేస్తే.. ఆ పూజారి రిజిస్టర్‌లోని పేజీని చించివేసిన ఘటన అప్పట్లో చర్చనీయాంశమైంది. ఉన్నతాధికారులు ప్రస్తుతం ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చూడాల్సిన అవసరం ఉందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.కొందరు ఉద్యోగులు విధులకు ఆలస్యంగా హాజరవుతున్నారు. బయోమెట్రిక్ యంత్రం కొన్ని సమయాల్లో పని చేస్తున్నప్పటికీ మిషన్ చేడిపోయిందంటూ రిజిస్టర్‌లో హాజరు నమోదు చేసుకున్నారు. నిబంధనల ప్రకారం.. బయోమెట్రిక్ యంత్రం సీసీ కెమెరాల నిఘా నీడలో ఉండాలి. ఇక్కడ మాత్రం అలా లేదు. దీంతో అధికారులు, ఉద్యోగులు తమకు ఇష్టం వచ్చినట్లు విధులు నిర్వర్తిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

నేడు పాలక వర్గ సమావేశం...

ప్రభుత్వం బాసర సరస్వతీ ఆలయానికి నూతనంగా నియమించిన 14 మంది సభ్యులతో కూడిన ఆలయ పాలక వర్గ సభ్యులు బుధవారం తొలిసారిగా సమావేశం కానున్నారు. ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు, ఈ నెల 22న జరిగే వసంత పంచమి ఏర్పాట్లు తదితర అంశాలపై సమావేశంలో చర్చించనున్నారు. అధికారుల నిర్లక్ష్యాన్ని ఆలయ పాలకవర్గ సభ్యులు ఏవిధంగా పరిష్కరిస్తారో చూడాల్సి ఉంది.

ప్రజలకు చేరువలో ప్రజా ప్రతినిధులు

- ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్
- ఖానాపూర్‌లో క్యాంపు కార్యాలయం ప్రారంభం



ఖానాపూర్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న రేఖానాయక్

ఖానాపూర్: ప్రజలకు మరింత చేరువలో ప్రజాప్రతిధులు ఉండేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని నియోజకవర్గాల్లో శాసన సభ్యులకు క్యాంపు కార్యాలయాలు నిర్మించారని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్ అన్నారు. మంగళవారం ఆమె ఖానాపూర్‌లో రూ. 66 లక్షలతో నిర్మించిన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ శిలాఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా రేఖానాయక్ మాట్లాడుతూ ఉమ్మడి పాలనలో శాసన సభ్యులను ప్రజలు కలవాలంటే ఎన్నో ఇబ్బందులు ఉండేవని, వారు ప్రజలకు అందుబాటులో ఉండేవారు కాదన్నారు. ఇప్పుడు స్వరాష్ట్రంలో ప్రతి రోజు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని చెప్పారు. క్యాంపు కార్యాలయాల నిర్మాణాలతో ప్రజలకు చాలా దగ్గరగా ఉండే అవకాశం ఎమ్మెల్యేలకు వచ్చిందని తెలిపారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా ఇకపై తనను క్యాంపు కార్యాలయంలో కలవచ్చని సూచించారు. భవనాన్ని నాన్యతగా నిర్మించిన ఆర్అండ్‌బీ డీఈ మల్లారెడ్డి, గుత్తేదారు బాబన్నను అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆకుల శోభారాణి, మార్కెట్ కమిటీ కమిటీ చైర్మన్ సక్కారాం శ్రీనివాస్, సర్పంచి నేరెళ్ల సత్యనారాయణ, జడ్పీటీసీ తాళ్లపెల్లి సునీత, ఆత్మ కమిటీ చైర్మన్ డి. రాజారెడ్డి, ఎంపీటీసీలు కల్లెడ రాజవ్వ, గుగ్లావత్ కిషన్, ఆర్ఎస్ఎస్ ఖానాపూర్ కన్వీనర్ పుప్పాల గజేందర్, తిమ్మాపూర్ కన్వీనర్ కడార్ల గంగనర్సయ్య, కడెం కన్వీనర్ హపావత్ రాజేందర్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కిశోర్, కార్యదర్శి గొర్రె గంగాధర్, అంకం రాజేందర్, తాళ్లపెల్లి రాజగంగన్న, పట్టణ అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజేందర్, కావలి సంతోష్‌కుమార్, జన్నాపు శంకర్, మైనార్టీ మండల నాయకులు సయ్యద్ ఫయీమ్, షేక్ షకీల్, ఎంఏ రహీమ్, ఇర్ఫాన్, కౌట మహేశ్, వొలుగుల వెంకటేశ్, కరిపె శ్రీనివాస్, నామెడ ధర్మరాజు, కొప్పుల రాజేశ్వర్, తూము చరణ్‌కుమార్, నడిమెట్ల కిషన్, అజ్మీరా శంకర్‌నాయక్, బలాష్టు చిన్నారెడ్డి, ఎంపీడీవో విలాస్‌గౌడ్, ఆర్అండ్‌బీ డీఈ మల్లారెడ్డి, పంచాయతీరాజ్ డీఈ టి. శంకరయ్య, ఏఈ భీంసింగ్, ఎస్సై వినయ్ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యలు పరిష్కరించండి

విద్యానగర్‌లోని బీసీ హాస్టల్ వెనుక భాగం నుంచి సుభాష్‌నగర్‌కు వెళ్లే లింకు రోడ్డు చాలా అధ్వానంగా ఉందని ఆ కాలనీ వాసులు మంగళవారం ఎమ్మెల్యేకు ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. గతంలో సీసీ రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ చేసినప్పటికీ పనులు మాత్రం జరుగలేదన్నారు. రోడ్డు మధ్యలో కరెంటు స్తంభాలు అడ్డుగా ఉన్నాయని, ఆ స్థంభాలను తీసివేసి పక్కన వేయించాలని, సుభాష్‌నగర్ వీధిని కలుపుతూ సీసీ రోడ్డు వేయించాలని ఆ కాలనీ వాసులు ఎమ్మెల్యేను కోరారు. సీసీ రోడ్డు నిర్మాణానికి అంచనాలు తయారు చేయాలని పీఆర్ డీఈ శంకరయ్యను ఎమ్మెల్యే ఆదేశించారు.

పీఆర్టీయూ క్యాలెండర్ల ఆవిష్కరణ

పీఆర్టీయూ 2018వ క్యాలెండర్లను ఎమ్మెల్యే రేఖానాయక్ తమ నివాస గృహంలో మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘ మండల అధ్యక్ష, కార్యదర్శులు దాసరి నర్సయ్య, అంబటి రాజన్న, ఎస్. శ్రీనివాస్, వాల్గోట్ కిషన్, శ్రీనివాస్, వెంకట రమణ, భానుప్రసాద్, సీ. సత్తయ్య, లింగమూర్తి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దూడ నామకరణ మహోత్సవం





ఆవు, దూడలకు పూజలు చేస్తున్న మహిళలు, దూడను తొట్లెలో ఉంచి నామకరణం చేస్తున్న మహిళలు

ఖానాపూర్: ఖానాపూర్‌లో మంగళవారం ఒక అరుదైన అంశం చోటుచేసుకుంది. స్థానిక శ్రీవాసవీ కన్యకా పరమేశ్వర ఆలయంలో ఇటీవలే ఒక ఆవు దూడకు జన్మనిచ్చింది. ఈ దూడకు మహిళలు ఘనంగా నామకరణ మహోత్సవం చేశారు. గన్నారపు రాజేందర్ అనే వ్యక్తి ఆలయానికి లక్ష్మి అనే పేరుతో పిలిచే ఆవును బహుమానంగా ఇచ్చారు. ఈ ఆవు సంకట చతుర్థశి రోజున మగ దూడకు జన్మనిచ్చింది. దాంతో ఆర్య వైశ్యులు, ఆవును దానం చేసిన గన్నారపు రాజేందర్ దంపతులు ఆలయంలో పౌర్ణమి సందర్భంగా మంగళవారం తొట్లె వేశారు. దూడకు గణేశ్ అని నామకరణం చేశారు. అనంతరం పాల్గొన్న భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బండారి విశ్వనాథం, పాలెపు సుదర్శన్, మహాజన్ జలంధర్‌గుప్తా, చిటికేశి సుభాష్ పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకం..



జడ్పీ చైర్‌పర్సన్‌కు పుష్ప గుచ్ఛం అందిస్తున్న అధికారులు

నిర్మల్‌టౌన్: ఉమ్మడి జిల్లా అభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని అన్ని శాఖల్లో పని చేసే ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలని జడ్పీ చైర్‌పర్సన్ శోభాసత్యనారాయణ్ గౌడ్ అన్నారు. మంగళవారం నిర్మల్ డీఆర్‌డీవో వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శుల జిల్లా సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకుడు అజీజ్‌ఖాన్, ఈవోపీఆర్డీ తదితరులు జడ్పీ చైర్‌పర్సన్ శోభాసత్యనారాయణ్‌గౌడ్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కలిసి పనిచేసిన ఉద్యోగులు ప్రభుత్వ అభివృద్ధిలో కూడా భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఈవోపీఆర్టీ యూనియన్ స నాయకులు గంగాధర్, మోహన్, శేఖర్, కమలాకర్, వనజ, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్‌కు రేపు సినీహీరో ప్రిన్స్ రాక



4 కే రన్ ఫ్లెక్సీ

దస్తురాబాద్ (కడెం) : గ్రామీణ సపోర్టు ఫౌండేషన్, దస్తురాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో గొండుగూడెం నుంచి గురువారం నిర్వహించే 4కే రన్ కార్యక్రమానికి సినీ హీరో ప్రిన్స్, ఎవరెస్ట్ అధిరోహిణి మాలావత్ పూర్ణ హాజరుకానున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు కడారి నరేశ్, ఎస్సై నాగపురి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దస్తురాబాద్ పోలీసులు, గ్రామీణ సపోర్టు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లాలోమొదటి సారిగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కలెక్టర్ ప్రశాంతి, జాయింట్ కలెక్టర్ శివలింగయ్య, ట్రైనీ కలెక్టర్ క్రాంతిరెడ్డి, ఎస్పీ విష్ణు ఎస్ వారియర్, జిల్లా విద్యాధికారి ప్రణీత, ఆర్డీవో ప్రసునాంబ, జిల్లా గ్రంధాలయ అధికారి ఎర్రవోతు రాజేందర్ హాజరుకానున్నట్లు తెలిపారు. అనంతరం దస్తురాబాద్‌లో నూతన గ్రంధాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధిక సంఖ్యలో భాగస్వాములు కావాలని కోరారు.

Find the value of 13_{c_r}?

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

10th Class MATHS SPECIAL

K. Kumar
Sr. Faculty, Hyd
94929 56214



BINOMIAL THEOREM

Introduction: -

→ n is a positive integer than $(x+a)^n = n_{c_0}x^n + n_{c_1}x^{x-1}a + n_{c_2}x^{x-2}.a^2 + \cdots\ldots\ldots nc_r x^{x-2}\cdot a^2 + \cdots + n_{c_n}a^2$

→ The expansion of $(x+a)^n$ contains $(x+1)$ terms

→ In the expansion the coefficients $n_{c_0}, n_{c_1}, n_{c_2} \ldots x_{c_n}$ are called binomial coefficients and these are simply denoted by $c_0, c_1, c_2 \ldots\ldots c_n$

→ $T_{r+1} = n_{c_r}\, x^{n-r}\, a^r$

→ Middle terms in the expansion of $(x+a)^n$:

→ If n is even then $\left(\frac{n}{2}+1\right)^{th}$ the term is middle term

→ If n is added then $\left(\frac{n+1}{2}\right)^{th}$ and $\left(\frac{n+3}{2}\right)^{th}$ terms are middle terms

→ If $|x| < 1$ then

(i) $(1+x)^{-1} = 1 - x + x^2 - x^3 - x^4 + \ldots\ldots + (-1)^r x^r + \ldots\ldots$

(ii) $(1-x)^{-1} = 1 + x + x^2 + x^3 + \ldots\ldots\ldots + x^r$

(iii) $(1+x)^{-2} = 1 - 2x + 3x^2 - 4x^3 + \ldots\ldots + (-1)^r (r+1)x^r \ldots\ldots$

(iv) $(1-x)^{-2} = 1 + 2x + 3x^2 + 4x^3 + \ldots(r+1)x^2 + \ldots\ldots$

→ If x is real number such a that $-|x| < 1$ and p q are positive integers then

(i) $(1+x)^{\frac{p}{q}} = 1 + \frac{p}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots + p(p-q)\ldots\ldots(p-(r-1)q)\left(\frac{x}{q}\right)^r + \cdots\infty$

(ii) $(1-x)^{\frac{p}{q}} = 1 - \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p-q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \ldots\frac{(-1)^r p(p-q)}{r!}\ldots\ldots\frac{(p-(r-1)q)}{r1}\left(\frac{x}{q}\right)^r \ldots\ldots\infty$

(iii) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + p\frac{(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots.\infty$

(iv) $(1+x)^{\frac{-p}{q}} = 1 + \frac{p}{1!}\left(\frac{x}{q}\right) + \frac{p(p+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots. + \frac{p(p+q)\ldots(p+(r-1)q)}{r!}\left(\frac{x}{q}\right)^2 + \cdots\infty$

2 Marks

1) If 22 $_{cr}$ is the largest binomial coefficient in the expansion of $(1+x)^{22}$. Find the value of 13 $_{cr}$

Sol: - n = 22 or an even number

[largest binomial coefficient is $n_{c_{\frac{n}{2}}}$]

i.e., 22 c = 22_{cr}

$\frac{22^{11}}{2_1}$

22 c_{11} = 22 $_{cr}$

$[n_{c_r} = n_{c_s}$ then $[r = s]]$ $\boxed{11 = r}$

$\therefore$ value of $13_{c_{11}} = 13_{c_2} = \frac{13\times12^6}{2_1\times1} = 78$

Value of $13_{c_{11}}$ = 78

2) Find the no of terms in the expansion of $(2x+3y+z)^7$

Sol: The no of terms in expansion

$(2x+3y+z)^7 = \frac{(n+1)(n+2)}{2} = \frac{(7+1)(7+2)}{2} = 4\times9 = 36$

∵The no of terms is $(x+y+z)$ is $\frac{(n+1)(n+2)}{2}$

3) Find the set of values of x for which (i) $(2+3x)^{\frac{-2}{3}}$ is valid

Sol: - Given $(2+3x)^{\frac{-2}{3}} = 2^{\frac{-2}{3}}\left[1+\frac{3n}{2}\right]^{\frac{-3}{2}}$ here $x = \frac{3x}{2}$

[Binomial expansion is valid $|x| < 1$]

$\therefore \left|\frac{3x}{2}\right| < \Rightarrow |x| < \frac{2}{3} \Rightarrow -\frac{2}{3} < x < \frac{2}{3}$

$\therefore$ For $x \in \left(-\frac{2}{3}, \frac{2}{3}\right)$ the given expansion is valid

4) Find the middle terms in the expansion of $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$

Sol: Given $\left(\frac{3x}{7} - 2y\right)^{10}$ n = 10

If n is even middle term is $\frac{T_n+2}{2} = \frac{T_{10}+2}{2} = \frac{l_{12}}{2}T_6$

$T_{r+1} = n\left(r^{x^{n-2}}a^r\right) = T_6 = T_5 + 1$

$= {}^{10}C_5\left[\frac{3x}{7}\right]^{10-5}(-2y)^5 = {}^{10}C_5\left(\frac{3x}{7}\right)^5(-2)^5y^5$

$= {}^{10}C_5\left(\frac{3}{7}\right)^5(-2)x^5y^5$

5) Find the term independent in x in the expansion of $\left(\frac{2x}{5}\right)^2 + \left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Sol: Given $\left(\frac{2x^2}{5} + \frac{15}{4x}\right)^9$

Here $n = 9, p = 2, q = 1 \Rightarrow r = \frac{(9)(2)}{2+1} = 6$

$T_{r+1} = T_{6+1} = 9_{C_6}\left(\frac{2}{5}\right)^3\left(\frac{15}{4}\right)^6$

$T_{r+1} = T_{6+1} = T_7$ is the term independent of x

6) Prove that $C_9 + 2C_1 + \Delta C_2 + 8C_3 + \ldots. + 2nc_n = 3^n$

Sol: We have $(1+x) = C_9 + C_1x + C_2x^2 + \ldots. + C_nx^n$

Put x= 2

$(1+2)^n = C_0 + C_12 + C_22^2 + \ldots\ldots.. + C_n2^n$

$\therefore C_0 + 2C_1 + 4C_2 + \ldots\ldots. + 2nC_n = 3^n$



7) If $(1 + x + x2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots..+a_{2n}x^{2n}$ Then find the value of $a_0 + a_2 + a_4 + \cdots..+a_{2n}$

Sol: Let $(1+x+x^2)^n = a_0 + a_1x + a_2x^2 + \ldots..+a_{2n}x^{2n}$ .... (1)

Put $(x-1)$ in equal (1) we get

$3^n = a_0 + a_1 + a_2 + \ldots..+a_{2n\to}\ldots\ldots\ldots..(2)$

Put x = -1 in equation (1) we get

$1 = a_u - a_1 - a_3 + \ldots..+a_{2n}\ldots\ldots\ldots(3)$

Adding 2 and 3 we get $3^n + 1 = 2(a_0 + a_2 + \cdots.+a_{2n})$

$\therefore a_0 + a_2 + \cdots.+a_2 = \frac{3^n+1}{2}$

8) Find the remainder when $2\cdot{}^{2013}$ is divided by 17

Sol: $2^{2013} = (2^4)^{503}\cdot 2$

$= (17-1)^n\cdot 2$ where n = 503

$= ({}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2}\ldots\ldots + {}^nC_{n-1}\,17\text{-}1)\,.\,2$

$= 2\,[\,{}^nC_0\,17^n - {}^nC_1\,17^{n-1} + {}^nC_2\,17^{n-2} - \ldots\ldots. + {}^nC_{n-1}17^1)\text{-}2$

$= 17\,[2({}^nC_0\cdot 17^{n-1} - {}^nC_1\,17^{n-2}\ldots.. + {}^nC_{n-1}17)]\ \text{-}2$

= 17q -2 where q is integer

= 17q - 17 + 17 -2 = 17 (q - 1) +15

$\therefore$ Remainder = 15

9) If the coefficient of $(2r+4)^{th}$ term and $(3r+4)^{th}$ term in expansion of $(1+x)^{21}$ are equal then find r

Sol: Given expansion is $(1+x)^{21}$

Coefficient of T_{r+1} is 21_{Cr} Now the coefficient of $(2r+4)^{th}$ term 21 C_{2r} + 3.Now the coefficient of $(3r+4)^{th}$ term 21 C_{3r} +3 given coefficient are casual

→ ${}^{21}C_{22}$ = 21 C_{3r} + 3

2r + 3 = 3r + 3 (or) (2r + 3) + (3r + 3) = 21

r = 0 (or) 5r = 5

r = 3 $\therefore$ r = 3

7 Marks

1) If $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots\ldots$ then find the value of $x^2 + 4x$

Sol: Given that $x = \frac{5}{(2!)3} + \frac{5.7}{(3!)3^2} + \frac{5.7.9}{(4!)3^3} + \ldots\ldots$

multiplying with s on both sides we get

$3x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^2} + \frac{3.5.7.9}{4!3^3} + \ldots\ldots$

$x = \frac{3.5}{2!3} + \frac{3.5.7}{3!3^3} + \frac{3.5.7.9}{4!3^4}$

$x = \frac{3.5}{2!} + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots$

Adding $1 + \frac{3}{11}$ on both sides we get

$1 + \frac{3}{11} + x = 1 + \frac{3}{2!}\left(\frac{1}{3}\right) + \frac{3.5.7}{3!}\left(\frac{1}{3}\right)^3 + \frac{3.5.7.9}{4!}\left(\frac{1}{3}\right)^4 + \cdots.$ .... ∞

R.H.S is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{r}{q}\right) + \cdots$

Where P = 3 +q =5 → q = 2 and $\frac{x}{q} = \frac{1}{3} \to x = \frac{2}{3}$

$\because 1 + \left(\frac{px}{q}\right)\frac{p}{1!} + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots(1+x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{3}{1!} + x = \left(1 - \frac{-2}{3}\right)^{-3/2} = \left(\frac{1}{3}\right)^{-3/2} = (3)^{3/2}$

2) If $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$ then find $3x^2 + 6x$

Sol: Given $x = \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots\infty$

Adding 1 on both sides

$\to 1 + x = 1 + \frac{1}{5} + \frac{1.3}{5.10} + \frac{1.3.5}{5.10.15} + \cdots$

$\to 1 + x = 1 + \frac{1}{1}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right)^2 + \cdots$

$\to 1 + \frac{1}{1!}\left(\frac{1}{5}\right) + \frac{1.3}{2!}\left(\frac{1}{5}\right) + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\cdot\left(\frac{x}{q}\right) + \frac{P(P+Q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1, P + q = 3, → q=2 and $\frac{x}{q} = \frac{1}{5} \to x = \frac{2}{5}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)^{\frac{-P}{q}}$

$\therefore 1 + \frac{P}{1!}x = \left(1 - \frac{2}{5}\right)^{\frac{-1}{2}} = \left(\frac{3}{5}\right)^{\frac{-1}{2}}$

$1 + x = \frac{5}{3}$ Now squaring on both sides

$\to (1+x)^2 = \left(\left(\frac{5}{3}\right)^{\frac{1}{2}}\right) \to 1 + x^2 + 2x = \frac{5}{3}$

$\to x^2 + 2x = \frac{5}{3} - 1 \to x^2 + 2x = \frac{2}{3}$

$\to 3x^2 + 6x = 2$

3) Find the sum of the infinite series $\frac{7}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots\right]$

Sol: $1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\left(\frac{1}{104}\right) + \frac{1.3.5}{1.2.3}\left(\frac{1}{10}\right) + \cdots = 1 + \frac{1}{1!}\left[\frac{1}{100}\right] + \frac{1.3}{2!}\left[\frac{1}{100}\right]^2 + \cdots$

RHS is compared with $1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots$

Where P = 1 , p+q =3, q= 2 and $\frac{x}{q} = \frac{1}{100}$

$\to x = \frac{9}{100} = \frac{2}{100}$

$\because 1 + \frac{P}{1!}\left(\frac{x}{q}\right) + \frac{P(P+q)}{2!}\left(\frac{x}{q}\right)^2 + \cdots = (1-x)\frac{-D}{q}$

$1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots = \left[1 - \frac{2}{100}\right]^{\frac{-1}{2}}$

$= \left[\frac{98}{200}\right]^{\frac{-1}{2}} = \left[\frac{49}{50}\right]^{\frac{-1}{2}} = \left[\frac{50}{49}\right]^{\frac{1}{2}} = \frac{5\sqrt{3}}{7}$

$\therefore \frac{1}{5}\left[1 + \frac{1}{10^2} + \frac{1.3}{1.2}\cdot\frac{1}{10^4} + \frac{1.3.5}{1.2.3}\cdot\frac{1}{10^6} + \cdots\right] = \frac{7}{5}\cdot\frac{5\sqrt{2}}{7} = \sqrt{2}$

4) If the coefficients are 4 consecutive terms in expansion of $(1+x)^n$ are a_1, a_2, a_3, a_4 respectively then show that $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

Sol: Let $T_r\ T_{r+1}\ T_{r+2}\ T_{r+3}$ are 4 consecutive terms in expansion of $(1+x)^n$

Given a_1, a_2, a_3, a_4 are coefficients of 4 consecutive terms in $(1+x)^n$ respectively

Let $a_1 = {}^nC_r, a_2 = {}^nC_r, a_3 = {}^nC_{r+1}, a_4 = C_{r+2}$

LHS = $\frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4}$

$\frac{a_1}{a_1\left[1+\frac{a_2}{a_1}\right]} + \frac{a_3}{a_3\left(1+\frac{a_4}{a_3}\right)} = \frac{1}{1+\frac{{}^nC_{r+2}}{{}^nC_{r+1}}} = \frac{1}{\frac{1+n-x+1}{2}} =$

$\frac{1}{\frac{1+n-(x+2)+1}{x+2}}$

$\frac{1}{\left[\frac{r+n-r+1}{r}\right]} + \frac{1}{\left[\frac{(r+2)+n-(r+2)+1}{r+2}\right]} = \frac{r}{n+1} + \frac{r+2}{n+1} = \frac{r+r+2}{n+1}$

$= \frac{2r+2}{n+1} = \frac{2(r+1)}{n+1}$

R.H.S = $\frac{2a_2}{a_2+a_3} = \frac{2a_2}{a_2\left[1+\frac{a_3}{a_2}\right]} = \frac{2}{1+\frac{{}^nC_r+1}{{}^nC_r}} = \frac{2}{1+\frac{n-(r+1)+1}{r+1}}$

$= \frac{2}{\frac{r+1+n-r-1+1}{r+1}} = \frac{2(r+1)}{n+1} = LHS$

$\therefore \frac{a_1}{a_1+a_2} + \frac{a_3}{a_3+a_4} = \frac{2a_2}{a_2+a_3}$

5) If the 2^{nd} and 4^{th} terms is the expansion of $(a+x)^n$ are respectively 240, 720, 1080 find a, x, n

Sol: Given expansion = $(a+x)^n$ general term is $T_{r+1} = {}^nC_r\,a^{n\text{-}r}x^x$

2^{nd} term = $T_2 = T_{1+1} = {}^nC_1\,a^{(n\text{-}1)}x^x$ = 240 ....(1)

3^{rd} term = $T_3 = T_{2+1} = {}^nC_2\,(a)^{n\text{-}2}(x)^2$ = 720 ....(2)

4^{th} term = $T_4 = T_{3\text{-}1} = {}^nC_3\,(a)^{n\text{-}3}(x)^3$ = 1080 ....(3)

Now $\frac{(ii)}{(i)} \to \frac{n_{c_2}}{n_{c_1}} \times \frac{a^{n-2}}{a^{n-1}x} = \frac{720}{240} = 3$

$\to \frac{n-1}{2}\times a^{-1}\times x = 3\left[\frac{n-1}{2}\right]\left(\frac{r}{a}\right) = 3$

$\to \frac{x}{a} = \frac{6}{n-1}\ldots.(iv).\ \frac{{}^nC_r}{{}^nC_{r-1}} = \frac{n-r+1}{r}$

Now $\left(\frac{iii}{ii}\right) \Rightarrow \frac{n_{c_3}a^{n-3}}{n_{c_2}a^{n-2}} = \frac{1080}{720} = \frac{3}{2} \Rightarrow \frac{n-2}{3}\times a^1$

$xx = \frac{3}{2} \Rightarrow \left[\frac{n-2}{3}\right]\times\left[\frac{x}{a}\right] = \frac{3}{2}$

$\frac{x}{a} = \frac{9}{2(n-2)}\ldots\ldots(v)$

Equating both values (iv)and (v)

$\frac{6}{n-1} = \frac{a}{2(n-2)} \Rightarrow \frac{2}{n-1} = \frac{s}{2(n-2)} \Rightarrow 7n - 8 - 3 \Rightarrow n - 5$

From (iv) $\frac{-x}{a} = \frac{6}{5-1} \Rightarrow \frac{x}{a} = \frac{6}{4} = \frac{3}{2} \Rightarrow x = \frac{3a}{2}\ldots(vi)$

Substitute x values in equally (i)

$S_{C_1}(a)57\left[\frac{39}{2}\right] = 240$

$a^5 = 32 \Rightarrow a^5 = 2^5$

$\therefore a = 2$

Substitute a = 2 in equation (vi)

$\Rightarrow x = \frac{6}{2} = 3$ $\therefore a = 2, x = 3, n = 5$

Practice questions:

6) The coefficient of r^{th} , $(r+1)^{th}$ and $(r+2)^{rd}$ term is the expansion of $(1+x)^n$ are in A.P then ST $n^2 - (4r + 1)n + 4r^2 - 2 = 0$

7) If n is positive integer prove that $\sum_{r=1}^{n} r^3\left(\frac{n_{cr}}{n_{cr-1}}\right)^2 = \frac{n(x-1)^2(x+2)}{12}$

8) If the coefficient of x^{10} in the expansion of $\left(ax^2 + \frac{1}{bx}\right)^{11}$ is equal to the coefficient of x^{-10} in the expansion of $\left(ax = \frac{1}{bx^2}\right)^{11}$ and the relation between a and b are real numbers



सौभाग्य
प्रधानमंत्री सहज बिजली हर घर योजना

- ప్రతి పేదవాడి ఇంట్లో విద్యుత్తు వెలుగులు
- సౌభాగ్య యోజనతో ఉచిత కనెక్షన్
- జిల్లాలో 650 విద్యుత్తు లేని గృహాలు గుర్తింపు

ఇంటింటా 'సౌభాగ్య'ం



ఆదిలాబాద్ డెస్క్:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు పథకాల ద్వారా విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు యత్నిస్తున్నా ఇంకా వాటిని సద్వినియోగం చేసుకోని వారు చాలా మంది ఉన్నారు. చీకట్లోనే మగ్గుతూ కష్టాలు పడుతున్న వారూ ఉన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 70 ఏళ్లు కావస్తున్నా చీకటిలోనే కాలం వెళ్లదీస్తున్న వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కేంద్ర ప్రభుత్వం మరో సరికొత్త పథకాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా దేశం, రాష్ట్రంలోని అన్ని మారుమూల ప్రాంతాలతో పాటు పట్టణాల్లో ఎక్కడో ఊరి చివర విసిరిపాడేసినట్లు ఉండే అత్యంత పేదలకు విద్యుత్తు సౌకర్యం కల్పించాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. ప్రధానంగా దేశం, రాష్ట్రంలో కొండల్లో, దట్టమైన అటవీప్రాంతాల్లో ఇంకా అనేక మంది పూరి గుడిసెల్లో జీవిస్తున్నారు. గ్రామాలకు దూరంగా ఉండడంతో విద్యుత్తు కనెక్షన్ ఇవ్వలేకపోతున్నారు. అటవీశాఖ పరిధిలో ఉన్న వారికి విద్యుత్తు సౌకర్యం కల్పించేందుకు కొన్ని అవాంతరాలు తలెత్తున్నాయి. ఇలాంటి వారికోసం కఠిన నిబంధనలు సడలించి విద్యుత్తును అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సౌభాగ్య పథకాన్ని రూపొందించాయి. ఇల్లుంటే చాలు విద్యుత్తు కనెక్షన్ ఇచ్చేలా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. విద్యుత్తు కనెక్షన్ పొందేందుకు ఎవరికీ ఒక్కపైసా చెల్లించాల్సిన అవసరం లేదు. పూర్తిగా ఉచితం. దేశంలో జీవిస్తున్న ప్రతి కుటుంబానికి విద్యుత్తు అందించాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ' సహజబిజీలీ హర్‌ఘర్' పేరుతో పథకాన్ని ప్రవేశపెట్టారు. రెండు నెలల క్రితం ప్రారంభమైన ఈ పథకం 'సౌభాగ్య' యోజనగాప్రజల ముందుకు తీసుకొచ్చారు. దీన్‌దయాళ్ గ్రామీణజ్యోతి యోజన సద్వినియోగం చేసుకోని వారు కూడా విద్యుత్తు కనెక్షన్ పొందే అవకాశం కల్పించారు. కొత్తగా విద్యుత్తు పోల్స్ ఏర్పాటు చేసి, కనెక్షన్ ఇవ్వలేని ప్రాంతాల్లో ఉండే వారికి విద్యుత్తు సౌకర్యం కల్పించనున్నారు. విద్యుత్తు ఇచ్చేందుకు ఏ ఒక్క అవకాశం లేనివారి కోసం సోలార్ ప్యాడ్‌ను ఏర్పాటు చేసి విద్యుత్తు అందించనున్నారు.

ఒక్కొక్కరికి 300 వాట్లు పరిమితి...

మారుమూల గిరిజన ప్రాంతాల్లో కానీ, గ్రామాల్లో, పట్టణాల్లో అత్యంత నిరుపేదలకు సౌభాగ్య పథకం వర్తిస్తుంది. వీరికి ఎలాంటి ఆదాయ మార్గాలు ఉండకూడదు.పూర్తిగా విద్యుత్తు సౌకర్యం లేని నిరుపేదలై ఉండాలి. ఒక్క ఇంటికి 300వాట్ల పరిమితి గల విద్యుత్తు సౌకర్యం కల్పిస్తారు. స్తంభాలు, కనెక్షన్ అందుబాటులో ఉంటే అక్కడ నుంచి కనెక్షన్ ఇస్తారు. లేదంటే సోలార్ ప్యాడ్‌ను ఏర్పాటు చేసి విద్యుత్తు సౌకర్యం కల్పించేలా చూస్తారు. ఒక్కో గృహానికి 5 ఎల్ఈడీ బల్బులు, ఒక డీసీ ఫ్యాన్, ఒక డీసీప్లగ్‌కు అవకాశం ఉండేలా విద్యుత్తు సౌకర్యం కల్పిస్తారు. దీంతో కిరోసిన్ దీపాలకు ప్రత్యామ్నాయ మార్గం చూపించడంతో పాటు పిల్లలు చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. కరెంట్ వాడకంతో ఆరోగ్య పరిరక్షణ, సమాచార వ్యవస్థ మెరుగుపడేందుకు అవకాశం ఉంటుందని కేంద్ర, రాష్ట్రాలు భావిస్తున్నాయి.

జిల్లాలో 650 కరెంట్ లేని గృహాలు...

జిల్లాలో 19 మండలాల్లో ఇటీవల విద్యుత్తు ఏఈలు ఇంటింటికీ సర్వే చేపట్టారు. జిల్లాలో గృహాలకు సంబంధించిన 1,76,273 కరెంట్ కనెక్షన్లు ఉన్నాయి. ఏఈలు సర్వే చేయగా సుమారు 650 గృహాలకు కరెంట్ లేనివిగా గుర్తించారు. వీరికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించిన అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. వీటకి మంజూరు వస్తే పనులు ప్రారంభిస్తామని అధికారులు చెబుతున్నారు.



ఇవీ నిబంధనలు ..

ఈ పథకం సద్వినియోగం కాకుండా అత్యంత నిరుపేదలకు, పూర్తి అల్పాదాయ వర్గాల వారికి మాత్రమే వర్తించేలా కఠినమైన నియమ, నిబంధనలు పొందపరిచారు. దేశంలో మారుమూల ప్రాంతాలు, అటవీభూములను పోడుచేసుకొని నివాసం ఉండేవారు ఈ పథకం ద్వారా విద్యుత్తు సౌకర్యం పొందాలని సూచించారు. వారి పిల్లలు విద్యకు, ఆరోగ్య సమస్యలకు చీకటి ఓ కారణం కాకూదనే సంకల్పంతో రూపొందించారు. పక్కాగృహం ఉన్నవారికి, ఆదాయ పన్ను చెల్లించే ఉద్యోగులకు, ఫ్రిజ్, ల్యాండ్‌ఫోన్ సౌకర్యం, ద్విచక్రవాహనం, ఇతర ఖరీదైన వస్తువులు, అధిక ఆదాయం మార్గాలు ఉన్న వారికి ఈ పథకం వర్తించదు. పూరిగుడిసె, రేకుల షెడ్డు ఎలాంటి కరెంట్ సౌకర్యం లేని వారికి ఇది వర్తిస్తుంది. డిసెంబర్ 2018లోపు దేశంలో ఉన్న పేదలందరికీ విద్యుత్తు సౌకర్యం కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. ఈ పథకానికి దరఖాస్తులు చేసుకోవాలంటే ఆధార్‌కార్డు, రెండు ఫోటోలు అందిచాల్సింటుంది.



మాలాంటి పేదలకు ఉపయోగం...

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌభాగ్యం పథకం మాలాంటి పేదలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నేను కొన్ని సంవత్సరాలు నుంచి కరెంట్ లేక దీపం వెలిగించుకుంటూ కాలం వెళ్లదీస్తున్నాను. నాకు సొంత ఇల్లు కూడా లేదు పూరిగుడిసెలో ఉంటున్నాను. ప్రభుత్వం ఉచితంగా కరెంట్‌ను ఇస్తున్నందుకు సంతోషంగా ఉంది.

-అన్నవేణి లస్మవ్వ, జామ్



సౌభాగ్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌభాగ్య పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి. ఈ పథకం ద్వారా పేదప్రజలకు ఉచిత కరెంట్ అందుతుంది. జిల్లాలోని అన్ని మండలాల్లో పోల్‌టు పోల్ సర్వే చేయగా 650 గృహాలకు కరెంట్ లేదని గుర్తించాం. వీరికి సంబంధించిన సర్వేలు చేసి ప్రభుత్వానికి నివేధికలు పంపించాం. ప్రభుత్వానుంచి ఆదేశాలు వస్తే తప్పకుండా వీరికి ఉచిత కరెంట్ అందిస్తాం. ఇది వరకే చాలా మందికి దీన్‌దయాళ్ గ్రామీణజ్యోతి పథకం కింద రూ. 125లకే కరెంట్‌ను అందించాం. ఈపథకం పనులు ఖానాపూర్, కడెం ప్రాంతాల్లో జరుగుతున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌభాగ్యం పథకం చాలా పేదలకు చాలా మంచిది.

-మధుసూదన్, విద్యుత్ డీఈ, నిర్మల్


పూజ చేస్తున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి
- ఖాందేవ్ ఆలయ అభివృద్ధి కృషి
- సంప్రదాయాబద్ధంగా పూజలు
- రెండు కిలోల నువ్వుల నూనె తాగిన ఆడబిడ్డ మాడవి అనవంతుబాయి

ఆదివాసీల సంస్కృతి భావితరాలకు అందించాలి


ఆడపడుచులకు కానుకలు అందిస్తున్న ఎమ్మెల్యే


నువ్వుల నూనె తాగుతున్న తొడసం వంశీయుల ఆడపడుచు మాడవి అనవంతుబాయి

నార్నూర్ :

ఆదివాసీల సంస్కృతీ సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని, రాబోవు జాతర నాటికి ఆలయాన్ని అన్ని హంగులతో అభివృద్ధి చేస్తానని ఆసిఫాబాద్ నియోజక వర్గ శాసన సభ్యురాలు కోవలక్ష్మి అన్నారు. నార్నూర్‌లోని ఖాందేవ్ ఆలయంలో మంగళవారం నిర్వహించిన నువ్వుల నూనె తాగే కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. తొడసం వంశీయులు డోలు వాయిధ్యాలతో సంప్రదాయబద్ధంగా ఆమెకు ఘన స్వాగతం పలికారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా సేకరించిన నువ్వుల నూనెను నైవేధ్యంగా ఖాందేవ్‌కు సమర్పించారు. ఖైరదట్వా గ్రామానికి చెందిన తొడసం వంశం ఆడపడుచు మాడవి అనవంతుబాయి రెండు కిలోల నువ్వుల నూనె తాగింది. నూనె తాగడం వంశ పారపర్యంగా వస్తున్న ఆనవాయితీ అని తొడసం వంశీయుల పీఠాధిపతి ఖమ్ము పటేల్ తెలిపారు. తమ ఆడపడుచు నువ్వుల నూనెను సేవించడంతో ప్రజలు ఆయురరోగ్యాలతో ఉంటారని నమ్మకమని తెలిపారు. నూతన వస్త్రాలు అందజేసి ఆడబిడ్డను సన్మానించారు. అనంతరం ఆలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే లక్ష్మి మాట్లాడుతూ.. ఆది వాసీలు తమ సంస్కృతీ సంప్రదాయలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ఖాందేవ్, జంగుబాయి దేవస్థానాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఆయలంలో అన్ని రకాల మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అనవంతుబాయికి నూతన వస్త్రాలను కానుకగా సమర్పించారు. కార్యక్రమం ముగిసిన అనంతరం ఎమ్మెల్యే ఆడబిడ్డలకు స్వాగత ద్వారం వద్ద కానుకలు సమర్పించారు. జాతర 15 రోజుల పాటు కొనసాగుతుంది. కార్యక్రమంలోఎంపీపీ రాథోడ్ గోవింద్ నాయక్, ఉట్నూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివ్‌లాల్, ఎంపీటీసీ ఆడే సురేశ్, సర్పంచులు తొడసం నాగోరావువ్, బానోత్ గజానంద్‌నాయక్, మార్కెట్ కమిటీ వైస్ చెర్మన్ యూర్వేత రూప్‌దేవ్, డైరెక్టర్ ఆడె దత్త, కో–ఆప్షన్ సభ్యుడు ముంతాజ్, తుడుం దె బ్బ జిల్లా ఉపాధ్యాక్షుడు మెస్రం శేఖర్, తుడుం దె బ్బ గౌరవాధ్యక్షుడు మడావి మాన్కు, ఆలయ క మిటీ చెర్మన్ మెస్రం నానాజీ, సోనేరావు, టీఆర్ఎస్ పా ర్టీ నాయకులు హన్మంతురావు, చంద్రశేఖర్, స య్యద్ ఖాసీం, నాగోరావు, గోపాల్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోవలక్ష్మి

స్ఫూర్తి వనిత సావిత్రీబాయి పూలే

- మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా ఖ్యాతి
- మహిళల చదువు కోసం విశేష కృషి
- అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి
- నేడు సావిత్రిబాయి జయంతి

సంఘ సంస్కర్తగా, ఉపాధ్యాయినిగా, రచయితగా, నిమ్నవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన స్ఫూర్తి వనిత సావిత్రిబాయి పూలే. పిన్నవయస్సులోనే జ్యోతిరావు పూలేతో వివాహమైంది. భర్త ప్రోత్సాహంతో అనేక సంస్కరణలకు నాందిపలికారు. మహిళకు చదువు ప్రాముఖ్యతను తెలిపి వారిని చైతన్యవంతులను చేయడంలో ప్రధాన భూమిక పోషించారు. తన భర్తతో కలిసి 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. వితంతువు పునర్వివాహాల కోసం నడుంబిగించారు. నేడు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ప్రత్యేక కథనం.

-ఆదిలాబాద్ డెస్క్



సావిత్రీబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లాలో నయాగావ్ అనే గ్రామంలో ఖండోజి – లక్ష్మీబాయి దంపతులకు జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. తన 9వ ఏటనే 12 సంవత్సరాల జ్యోతీరావు పూలేతో 1840లో వివాహమైంది. ఈ దంపతులకు పిల్లలు లేరు. కానీ వారు యశ్వంత్‌రావు అనే బ్రాహ్మణ వితంతువు కుమారుడుని దత్తత తీసుకున్నారు.

భర్త ప్రోత్సాహంతో ముందుకు..

భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలు అయింది. అట్టడుగు వర్గాలు, మహిళలకు చదువు, సంపద వంటి సమస్త హక్కులు నిరాకరించిన రోజుల్లో ఆమె ఎందరికో ఆదర్శంగా నిలిచారు. ఆనాటి సమాజపు కట్టుబాట్లను, బ్రాహ్మణవాద సంప్రదాయాలను, ఆదిపత్య వర్గాలను ధిక్కరించారు. 1848 మే 12న బహుజనులకు మొదటి పాఠశాలను ప్రారంభించారు. పాఠాలు బోధించి మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా చరిత్రలో నిలిచిపోయారు. ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి. కేవలం 4 సంవత్సరాలలోనే గ్రామీణ ప్రాంతాల్లో 20 పాఠశాలలను ప్రారంభించి ఉచిత విద్యనందించారు. పాఠశాలలు ప్రారంభించినప్పుడు ఆమె వయస్సు 18 ఏళ్లు మాత్రమే. మొత్తం వారి జీవితంలో 52 పాఠశాలలు స్థాపించారు. ఈ క్రమంలో ఆధిపత్య కులాల వారి నుంచి అనేక దాడులను, అవమానాలను ఎదుర్కొన్నారు. ఈ నేపథ్యంలో 1849లో పూలే దంపతులను బహిష్కరించారు.

స్త్రీల అభ్యున్నతికి కృషి

స్త్రీలను చైతన్యవంతం చేయడానికి 1851 జనవరి 14న మహిళా సేవా మండలిని స్థాపించారు. 1852 మార్చిలో బేతాళపేట పూణే దళితుల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారు. ఈ పాఠశాలకు తొలి ప్రధానోపాధ్యాయురాలుగా బాధ్యతలు చేపట్టారు. 1853 జనవరి 23న అనాథ శరణాలయం స్థాపన చేసి 1873 వరకు 66 మంది శిశువులను రక్షించారు. తన భర్తతో కలిసి 1873 సెప్టెంబర్ 24న సత్యశోధక్ సమాజ్‌ను స్థాపించి బాల్య వివాహాలు, మూఢ నమ్మకాలు, సతీసహగమనానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. వితంతువు పునర్వివాహాల కోసం అసమాన బ్రాహ్మ నిజ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమం నడిపారు. 1868 నుంచి సావిత్రీబాయి అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారు. 1870, 1896లో దేశంలో తీవ్ర దుర్భిక్షం ఏర్పడినప్పుడు పూలే దంపతులు చేసిన కృషి అనన్య సామాన్యం. కరువు బారిన పడిన కుటుంబాలలోని అనాథ బాలలను 2000 మందిని అక్కున చేర్చుకున్నారు.

రచనలు స్ఫూర్తిదాయకం..

సావిత్రిబాయిపూలే కేవలం సంఘ సంస్కర్తగానే కాకుండా రచయిత్రిగా ఒక వేగుచుక్కగా నిలిచారు. 1854లో కావ్యపూలే అనే కవితా సంపుటిని ప్రచురించారు. 1891లో పావన కాశీ రత్నాకర్ కవితా సంపుటిని వెలువరించారు. ఆమె ఉపన్యాసాల్లో కొన్ని 1892 లో పుస్తక పూరూపంలో వచ్చాయి.

చివరి దశలో

జ్యోతీరావుపూలే 1890 నవంబర్ 28న మరణించడంతో సావిత్రిబాయి అంతులేని దుఃఖ సాగరంలో మునిగిపోయారు. ఈ దుఃఖంలో నుంచే మరో ఆదర్శానికి శ్రీకారం చుట్టారు. తన భర్త పూలే చితికి తానే స్వయంగా నిప్పు పెట్టి కొత్త సంప్రదాయానికి తెరలేపారు. దేశ చరిత్రలో భర్త చితికి భార్య నిప్పు పెట్టిన తొలి సంఘటన. ప్లేగు వ్యాధి సోకిన మాంగ్ లాంటి దళిత కులానికి చెందిన దళిత చిన్న పిల్లలని తన చంకన వేసుకొని చికిత్స చేసి కాపాడింది. చివరికి ఆ ప్లేగు వ్యాధి సోకి 1897 మార్చి 10న మరణించారు.

ఉమ్మడి జిల్లాతో అనుబంధం

సావిత్రీబాయి పూలే జన్మించింది మహారాష్ట్రలో అయినా ఆదిలాబాద్ అనుబంధం ఉంది. ఆదిలాబాద్ చుట్టు పక్కల ప్రాంతాల్లో బంధువులు ఉన్నారు. నిజామాబాద్ జిల్లాలోని బోధన్, కొండల్ వాడి ప్రాంతంలో ఉన్న మున్నూరు కాపులు వీరికి చుట్టాలు. కామారెడ్డి జిల్లా నస్రుల్లాబాద్ మండల కేంద్రం, నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సావిత్రీబాయి పూలే పేరున పాఠశాలలు ఈ ఏడు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

17. సర్కారియా కమిషన్
- కేంద్రప్రభుత్వం 1983, జూన్ 9న రంజిత్‌సింగ్ సర్కారియా ఆధ్వ ర్యంలో ఒక ఉన్నతస్థాయి కమిషన్‌ను ఏర్పాటు చేసింది. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాల పునఃపరిశీలన దీని ముఖ్య ఉద్దేశం. ఈ కమిషన్ తన నివేదికను 230 సిఫారసులతో 1987, అక్టోబర్ 27న సమర్పించింది.

18. ఆర్థిక సంఘం
- 280, 281 అధికరణలు ఆర్థిక సంఘం గురించి వివరిస్తున్నాయి. ప్రతి ఐదేండ్లకోసారి రాష్ట్రపతి ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు. ఇది కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆదాయ వనరుల పంపిణీ విషయంలో రాష్ట్రపతికి తగిన సిఫారసులు చేస్తుంది.

19. అంతర్రాష్ట్ర మండలి
- నిబంధన 263 ప్రకారం అంతర్రాష్ట్ర మండలి ఏర్పాటయ్యింది. దీన్ని 1990, మే 28న రాష్ట్రపతి ఏర్పాటు చేశారు. రాష్ట్రాల మధ్య సమన్వా యం లేదా సమానత్వం సాధించడం దీని లక్ష్యం.

20. నీతి ఆయోగం
- ప్రణాళిక సంఘాన్ని రద్దుచేసి దాని స్థానంలో 'నీతి ఆయోగ్' (NITI Ayog- National Institution of Transforming India Ayog)ను 2015, జనవరి 1 నుంచి అమల్లోకి తెచ్చారు. పేదరిక నిర్మూ లన, అసమానతల తొలగింపు దీని లక్ష్యాలు. నీతి ఆయోగ్‌కు చైర్మన్‌గా ప్రధానమంత్రి వ్యవహరిస్తారు.

For Feedback...
vijetha.nt@gmail.com

విజేత

హైకోర్టు నిర్మాణం, విధులను వివరించే అధికరణలు?

2 మార్కుల ప్రశ్నలు-జవాబులు

కేంద్రప్రభుత్వం

1. ప్రధాన మంత్రి నియామకం
- లోక్‌సభలో మెజారిటీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమిస్తారు. కేంద్రప్రభుత్వ వాస్తవ కార్యనిర్వహణ అధిపతి ప్రధానమంత్రి.

2. కేంద్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
- కేంద్ర మంత్రిమండలిలో మూడు రకాల మంత్రులు ఉంటారు.
  1) క్యాబినెట్ మంత్రులు
  2) డిప్యూటీ మంత్రులు
  3) స్టేట్ మంత్రులు

3. మంత్రిమండలి అర్హతలు
- మంత్రులుగా నియమితులయ్యేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి. అవి..
  1) పార్లమెంట్ ఉభయసభల్లో ఒకదానిలో సభ్యత్వం కలిగి ఉండాలి.
  2) ఒకవేళ సభ్యత్వం లేనట్లయితే కార్యాలయంలో విధులు చేపట్టిన ఆరునెలల్లోపు పార్లమెంట్ ఉభయ సభల్లో ఏదో ఒకదానికి ఎన్నిక కావాలి.

4. సమష్టి బాధ్యత అంటే ఏమిటి?
- పార్లమెంటరీ ప్రభుత్వ లక్షణాల్లో అత్యంత ప్రధానమైనదే సమష్టి బాధ్యత. ఈ నియమాన్ని బ్రిటిష్ రాజ్యాంగం నుంచి స్వీకరించారు. అధికరణ 75(3) ప్రకారం మంత్రిమండలి లోక్‌సభకు సమష్టి బాధ్యత వహిస్తుంది.

5. కోరం అంటే?
- సభ సమావేశాల నిర్వహణకు కావాల్సిన కనీస సభ్యుల హాజరు సంఖ్యయే కోరం. అంటే 1/10వ వంతు అని అర్థం. సభలో కోరం ఉంది/లేనిది నిర్ధారించే అధికారం స్పీకర్ లేదా చైర్మన్‌కు ఉంటుంది.

6. సమావేశాలు
- పార్లమెంట్ సమావేశాల తేదీ, సమయాలు రాష్ట్రపతి ద్వారా నిర్ణయించబడుతాయి. పార్లమెంట్ ఏడాదికి మూడుసార్లు సమావేశమవుతుంది.
  1) ఫిబ్రవరి-మార్చి - బడ్జెట్ సమావేశాలు
  2) నవంబర్-డిసెంబర్ - శీతాకాల సమావేశాలు
  3) జూలై-ఆగస్టు - వర్షాకాల సమావేశాలు

7. స్పీకర్
- స్పీకర్ పదవిని.. బ్రిటిష్ కామన్ సభ స్పీకర్ పదవిని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేశారు. లోక్‌సభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ గురించి 93-97 అధికరణలు వివరిస్తున్నాయి.

8. రాజ్యసభ నిర్మాణం
- నిబంధన 80 రాజ్యసభ ఏర్పాటు గురించి తెలియజేస్తుంది. రాజ్యసభను ఎగువసభ, పెద్దల సభ, శాశ్వత సభ అని అంటారు. దీని గరిష్ఠ సభ్యుల సంఖ్య 250. ప్రస్తుతం 245 మంది సభ్యులు ఉన్నారు.

9. లోక్‌సభ నిర్మాణం
- ప్రజల సభ అని పిలిచే లోక్‌సభలో గరిష్ఠంగా 552 మంది సభ్యులు ఉంటారు. ప్రస్తుతం 545 మంది సభ్యులు ఉన్నారు. ఆంగ్లో ఇండియన్ తెగకు చెందిన ఇద్దరిని రాష్ట్రపతి నియమిస్తారు.

10. లోక్‌సభ సభ్యుల అర్హతలు
- లోక్‌సభ సభ్యులుగా పోటీచేసే వ్యక్తులు కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) 25 ఏండ్ల వయస్సు పూర్తిచేసుకుని ఉండాలి.
  3) పార్లమెంట్ నిర్ణయించిన ఇతర అర్హతలు ఉండాలి.

11. రాజ్యసభ సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారత పౌరసత్వాన్ని కలిగి ఉండాలి.



  2) 30 ఏండ్లు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ ఎప్పటికప్పుడు నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలను గురించి రాయండి?
- సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు కావాల్సిన అర్హతలు..
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా హైకోర్టులో ఐదేండ్లు న్యాయమూర్తిగా పని చేసి ఉండాలి. లేదా
  3) ఏదేని హైకోర్టులో పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.
  4) రాష్ట్రపతి దృష్టిలో ప్రముఖ ధర్మశాస్త్రవేత్త అయి ఉండాలి.

13. కోర్ట్ ఆఫ్ రికార్డ్
- దేశ అత్యున్నత న్యాయస్థానం కోర్ట్ ఆఫ్ రికార్డ్‌గా పనిచేస్తుంది. అంటే తీర్పులు నమోదు చేయబడి, భద్రపర్చబడతాయి. దీన్నే కోర్ట్ ఆఫ్ రికార్డ్ అంటారు.

INTER SPECIAL
Sr. CIVICS

14. న్యాయ సమీక్షాధికారం అంటే ఏమిటి?
- న్యాయసమీక్షాధికారానికి పుట్టినిల్లు అమెరికా దేశం. శాసన సభలు రూపొందించే చట్టాలు రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంటే అవి చెల్లవని న్యాయస్థానాలు కొట్టివేయడాన్ని న్యాయ సమీక్షాధికారం అంటారు.

15. హైకోర్టు న్యాయమూర్తుల అర్హతలు
- హైకోర్టు న్యాయమూర్తులుగా నియమించబడేవారు కింది అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.
  2) ఏదైనా ఒక న్యాయ కార్యాలయంలో పదేండ్లు పని చేసి ఉండాలి.
  3) ఒకటి లేదా అంతకన్నా ఎక్కువ హైకోర్టుల్లో వరుసగా పదేండ్లు న్యాయవాదిగా పనిచేసి ఉండాలి.

16. హైకోర్టుకు ఉన్న ఏవైనా మూడు పరిపాలన విధులను రాయండి?
  1) కింది కోర్టుల సమాచారాన్ని తెప్పించుకోవడం
  2) ఒక కేసుని ఒక కోర్టు నుంచి మరో కోర్టుకు బదిలీ చేయడం
  3) కింది న్యాయస్థానాలకు సంబంధించిన దస్త్రాలు, రికార్డులను పరిశీలించడం

17. హైకోర్టు
- రాష్ట్రస్థాయి న్యాయవ్యవస్థలో హైకోర్టు అత్యున్నతమైనది. 214-231 వరకుగల అధికరణలు హైకోర్టు నిర్మాణం, విధులను గురించి వివరిస్తున్నాయి. ప్రస్తుతం దేశంలో 24 హైకోర్టులు ఉన్నాయి.

రాష్ట్రప్రభుత్వం

1. గవర్నర్ నియామకం గురించి రాయండి?
- రాష్ట్రప్రభుత్వ రాజ్యాంగబద్ధమైన అధిపతి గవర్నర్. 155 అధికరణ ప్రకారం గవర్నర్‌ను రాష్ట్రపతి నియమిస్తాడు. ఈ విషయంలో రాష్ట్రపతి ప్రధానమంత్రి సలహాను పాటిస్తారు.

2. గవర్నర్ విచక్షణాధికారాలు?
  1) ముఖ్యమంత్రిని ఎంపిక చేయడం
  2) రాష్ట్ర మంత్రిమండలిని తొలగించడం
  3) శాసనసభను రద్దుచేయడం
  4) రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాల్సిందిగా రాష్ట్రపతికి సలహా ఇవ్వడం

3. రాష్ట్ర కార్యనిర్వహణ శాఖ
- రాష్ట్రప్రభుత్వ కార్యనిర్వహణ అధికారాలన్నీ గవర్నర్ ఆధీనంలో ఉంటాయి.
  1) ముఖ్యమంత్రిని నియమిస్తాడు.
  2) ముఖ్యమంత్రి సలహా మేరకు మంత్రులను నియమిస్తాడు.

4. గవర్నర్ శాసనిర్మాణ అధికారాలు ఏవేనా రెండు రాయండి.
  1) గవర్నర్ శాసనసభను సమావేశపరుస్తాడు. వాయిదా వేస్తాడు. శాసనసభను రద్దు చేస్తాడు.
  2) శాసనమండలిలో 1/6వ వంతు సభ్యులను నామినేట్ చేస్తాడు.


5. ముఖ్యమంత్రి
- రాజ్యాంగంలోని 163, 164 అధికరణలు ముఖ్యమంత్రి పదవిని గురించి తెలుపుతాయి. 164 అధికరణ ప్రకారం గవర్నర్ రాష్ట్ర శాసన సభలో మెజార్టీ పార్టీ లేదా గ్రూపు నాయకుడిని ముఖ్యమంత్రిగా నియమిస్తాడు.

6. రాష్ట్ర మంత్రిమండలి నిర్మాణం గురించి రాయండి?
  1) ముఖ్యమంత్రి 2) క్యాబినెట్ మంత్రులు
  3) రాష్ట్రమంత్రులు

7. విధానసభ నిర్మాణాన్ని తెల్పండి?
- విధానసభను అసెంబ్లీ అని అంటారు. ప్రతి రాష్ట్రానికి ఒక విధానసభ ఉంటుంది. విధాన సభ సభ్యుల సంఖ్య కనీసం 60, గరిష్ఠంగా 500కు మించరాదు. తెలంగాణ విధానసభ సభ్యుల సంఖ్య 119. విధానసభ సభ్యులను ఎమ్మెల్యేలు అంటారు.

8. విధానసభ సభ్యుల అర్హతల గురించి రాయండి?
- విధానసభ సభ్యులుగా పోటీచేసే అభ్యర్థి కింద తెలిపిన అర్హతలను కలిగి ఉండాలి.
  1) భారత పౌరుడై ఉండాలి.

ధరావత్ సైదులు నాయక్
జూనియర్ లెక్చరర్
పుల్కల్
సంగారెడ్డి జిల్లా



  2) 25 ఏండ్ల వయస్సు కలిగి ఉండాలి.
  3) లాభాన్నిచ్చే పదవిలో ఉండరాదు.
  4) పార్లమెంట్ నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

నోట్: ఒక వ్యక్తి ఏకకాలంలో పార్లమెంట్ ఉభయసభల్లోనూ లేదా రాష్ట్ర శాసనసభలో సభ్యుడిగా ఉండరాదు.

9. శాసనసభ స్పీకర్
- శాసనసభ కార్యకలాపాల నిర్వహణ కోసం విధానసభ సభ్యులు తమలో ఒకరిని స్పీకర్‌గా ఎన్నుకుంటారు. స్పీకర్ సభను హుందాగా నిర్వహిస్తాడు. శాసనసభ తీర్మానం ద్వారా అతడిని తొలగించవచ్చు.

10. శాసనమండలి/విధాన పరిషత్తు
- విధాన పరిషత్తు అనేది ఎగువ సభ దేశంలో 7 రాష్ట్రాల్లో విధాన మండలి ఉంది. అవి 1) తెలంగాణ 2) బీహార్ 3) ఉత్తరప్రదేశ్ 4) కర్ణాటక 5) మహారాష్ట్ర 6) ఆంధ్రప్రదేశ్ 7) జమ్ముకశ్మీర్

11. విధాన పరిషత్తు సభ్యుల అర్హతలను తెల్పండి?
  1) భారతీయ పౌరసత్వం ఉండాలి.
  2) 30 ఏండ్ల వయస్సు నిండి ఉండాలి.
  3) పార్లమెంట్ కాలానుగుణంగా నిర్ణయించే ఇతర అర్హతలను కలిగి ఉండాలి.

12. విధాన పరిషత్తు నిర్మాణాన్ని తెల్పండి?
  1) 1/3వ వంతు స్థానిక సంస్థల సభ్యులు (ఎంపీటీసీ, జడ్పీటీసీ, కౌన్సిలర్, కార్పొరేటర్)
  2) 1/3వ వంతు శాసనసభ్యులు (ఎమ్మెల్యే)
  3) 1/12వ వంతు ఉపాధ్యాయులు
  4) 1/12వ వంతు పట్టభద్రులు
  5) 1/6వ వంతు గవర్నర్ నామినేట్ చేస్తారు.

13. కేంద్ర జాబితాపై ఒక నోట్ రాయండి?
- జాతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు కేంద్ర జాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంట్‌కు ఉంది. రాజ్యాంగం ప్రారంభంలో ఇవి 97 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 99 ఉన్నాయి. ఉదా: ద్రవ్యం, బ్యాంకింగ్, నాణేలు, రైల్వేలు, తంతితపాలా మొదలైనవి.

14. రాష్ట్ర జాబితా
- ప్రాంతీయ ప్రయోజనాలు కలిగిన అంశాలు రాష్ట్రజాబితాలో ఉంటాయి. వీటిపై శాసనాలను తయారుచేసే అధికారం పార్లమెంట్‌కు, రాష్ట్రశాసనసభలకు ఉంది. ఇవి ప్రారంభంలో 66 అంశాలు ఉండేవి. ప్రస్తుతం 61 ఉన్నాయి.
  ఉదా: వ్యవసాయం, పోలీసు, శాంతిభద్రతలు మొదలైనవి.

15. ఉమ్మడి జాబితా
- ఉమ్మడి జాబితాను రాజ్యాంగ నిర్మాతలు ఆస్ట్రేలియా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితాల్లో పేర్కొనని అంశాలు ఉమ్మడి జాబితాలో ఉన్నాయి. వీటిపై శాసనాలు రూపొందించే అధికారం పార్లమెంటుకు, రాష్ట్ర శాసనసభలకు ఉంది.
  ఉదా: విద్య, వివాహం, విడాకులు, తూనికలు, కొలతలు మొదలైనవి.

16. అవశిష్ట అంశాలు
- అవశిష్ట అంశాలను కెనడా రాజ్యాంగం నుంచి స్వీకరించారు. ఒక అంశం అవశిష్ట అంశమా! కాదా! అని నిర్ధారించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది. వీటిపై పార్లమెంట్‌కు మాత్రమే శాసన అధికారం ఉంది.
  ఉదా: అంతరిక్ష యానం.

కలెక్టర్‌కు శుభాకాంక్షల వెల్లువ

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం సందర్భంగా మంగళవారం కలెక్టర్ దివ్య దేవరాజన్‌కు కలెక్టరేట్ కార్యాలయంలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఉద్యోగ సంఘాలతో పాటు కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, యువజన సంఘాలు పలు పార్టీల నాయకులు కలెక్టర్ ఛాంబర్‌లో ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. టీ ఎమ్మార్పీఎస్ నాయకులు కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. దళిత బస్తీ, సబ్సిడీ రుణాలను అర్హులైన వారికి అందజేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆ తర్వాత ఆలిండియా హ్యూమన్ రైట్స్ జిల్లా శాఖ ద్వారా ఆ సొసైటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో నెలకొన్న పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకవచ్చారు. కలెక్టర్‌ను కలిసిన వారిలో టీఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు మల్లెల మనోజ్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి నక్క రాందాస్, జిల్లా కోశాధికారి లింగంపెల్లి ప్రసన్న కుమార్, మండల అధ్యక్షుడు సుదర్శన్, ఆలిండియా హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు రాథోడ్ సదాశివ్ నాయక్, రాజేశ్వర్ ఖత్రి, సామాజిక కార్యకర్త జాదవ్ కృష్ణ, బస్మే రాజేందర్, జాదవ్ ప్రహ్లాద్, అజయ్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.


కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న హ్యూమన్ రైట్స్ నాయకులు


టీఎమ్మార్పీఎస్ నాయకులు...

బస్సు పాస్‌లను రెన్యూవల్ చేసుకోవాలి

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : ఉమ్మడి జిల్లాలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో పని చేస్తున్న జర్నలిస్టులందరూ బస్సు పాస్‌లను రెన్యూవల్ చేసుకోవాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బేత రమేశ్ ఒక ప్రకటనలో తెలిపారు. 2017లో ఇచ్చిన బస్సుపాస్ గడువు డిసెంబర్ 31న ముగిసిందని పేర్కొన్నారు. కాగా.. ఈ విషయమై ఆర్టీసీ ఆర్ఎంతో చర్చించగా.. మూడు నెలల పాటు బస్సు పాస్‌లను రెన్యూవల్ చేస్తున్నట్లు చెప్పడం జరిగిందని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాలోని జర్నలిస్టులు ఈ విషయాన్ని గమనించి తమ తమ బస్సు పాస్‌లను రిన్యూవల్ చేసుకోవాలని కోరారు. మార్చి 31 తర్వాత ఆన్‌లైన్‌లో బస్సుపాస్‌లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మృతుని కుటుంబానికి మంత్రి పరామర్శ

జైనథ్ : మండలంలోని ఆనంద్‌పూర్ గ్రామానికి చెందిన టీఆర్ఎస్ కార్యకర్త సామ సుభాష్‌రెడ్డి తల్లి మృతి చెందడంపై సోమవారం రాత్రి రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగురామన్న ఆనంద్‌పూర్‌కు చేరుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మంత్రి వెంట ఆదిలాబాద్ మార్కెట్ చైర్మన్ ఆరె రాజన్న, జైనథ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తల్లెల చంద్రయ్య, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, జంగిలి ప్రశాంత్, మేకల అశోక్, బింగి పోతన్న, చందర్‌రెడ్డి, సాయినాథ్ తదితరులు ఉన్నారు.

గిమ్మలో అయ్యప్ప భక్తుల శోభాయాత్ర

జైనథ్: మండలంలోని గిమ్మ గ్రామంలో అయ్యప్ప భక్తులు శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప విగ్రహాన్ని పురవీధుల్లో ఊరేగించారు. దూబె సాయికృష్ణ శర్మ ఆధ్వర్యంలో 23 ఏళ్ల నుంచి అయ్యప్ప మాలధారణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దూబె యోగేశ్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో అన్నదానం ఏర్పాటు చేశారు.

యార్డులో కందులు కొనుగోలు చేయాలి

జైనథ్: స్థానిక మార్కెట్ యార్డులో కందులు, సోయ కొనుగోలును యథావిధిగా కొనసాగించాలని భారతీయ కిసాన్ సంఘ్ మండల నాయకులు మార్కెట్ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డికి మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు దయాకర్, హన్మంత్‌రెడ్డి మాట్లాడుతూ మార్కెట్ యార్డులో కందులు, సోయా కొనుగోలు కొనసాగించాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సంఘ్ నాయకులు వెంకట్‌రెడ్డి, అనిల్ తదితరులు ఉన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు వేయాలి

జైనథ్: పశువులకు తప్పని సరిగా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి రజనీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం జైనథ్ మండలం పిప్పర్‌వాడ, సావాపూర్, నిరాల తదితర గ్రామాల్లో పశువులకు గాలి కుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 22వేల పశువులు ఉన్నాయని పేర్కొన్నారు. వాటన్నింటికీ టీకాలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ వ్యాధి సోకితే పశువుల గిట్టల్లో నొప్పితో పాటు పుండ్లు, చీము కారుతుందన్నారు. తద్వారా పశువు మేత మేయక జ్వరం వస్తుందన్నారు. కాగా.. ఈ టీకాలతో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పశువులు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. కాగా.. ఈ మూడు గ్రామాల్లో 825 పశువులకు టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు నర్సింగ్, సునిల్, సురేశ్‌లతో పాటు వైద్య సిబ్బంది, రైతులు ఉన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన టీయూడబ్ల్యూజే నాయకులు


మంత్రికి శుభాకాంక్షలు తెలుపుతున్న టీయూడబ్ల్యూజే నాయకులు

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్నకు మంగళవారం టీయూడబ్ల్యూజే నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఫారెస్టు అతిథి గృహంలో పుష్పగుచ్ఛం అందజేశారు. జిల్లాలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. దీనికి సానుకూలంగా స్పందించిన రాష్ట్ర మంత్రి జోగురామన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు, డబుల్‌బెడ్‌రూం ఇండ్ల కోసం సీఎం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే నాయకులు అన్వర్, శ్రీనివాస్, పలువురు జర్నలిస్టులు ఉన్నారు.

కవర్‌షెడ్ పనుల పరిశీలన

బేల : మండల కేంద్రంలోని స్థానిక సబ్ మార్కెట్ యార్డులో రూ.65లక్షల వ్యయంతో కొనసాగుతున్న కవర్‌షెడ్ పనులను జైనథ్, బేల మార్కెట్ కమిటీ చైర్మన్ వనిత గంబీర్ టాక్రే, స్థానిక సర్పంచ్ మస్కే తేజ్‌రావు, టీఆర్ఎస్ నాయకులు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతులను అభివృద్ధి పరిచేందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బేల సబ్ మార్కెట్ యార్డులో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు మంత్రి జోగురామన్న ప్రత్యేక కృషితో నిధులు విడుదలై పనులు కొనసాగుతున్నాయన్నారు. మార్కెట్ యార్డులో నాణ్యమైన పనులను చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒల్లఫర్ దేవన్న, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు జక్కుల మధుకర్, కోఆప్షన్ సభ్యుడు తన్వీర్‌ఖాన్, నాయకులు పాల్గొన్నారు.


పనులను పరిశీలిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

ఆదిలాబాద్ టౌన్: తెలంగాణ స్టేట్ స్టడీ సర్కిల్‌లో ఆరు నెలల పాటు ఉచిత రెసిడెన్షియల్ శిక్షణ పొందుతున్న విద్యార్థులు కేఆర్కే కాలనీలోని వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని చలికాలంలో వృద్ధులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు మంగళవారం దుప్పట్లను పంపిణీ చేసినట్లు స్టడీ సర్కిల్ డైరెక్టర్ కే.రమేశ్ తెలిపారు. స్వీట్లు, పండ్లను పంపిణీ చేశారని 60 మంది విద్యార్థులు కలిసి 40 దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. డిసెంబర్ 31, జనవరి 1తేదీల్లో జరుపుకొనే సంబరాలకు అయ్యే ఖర్చులు పొదుపు చేసి విద్యార్థులు ఈ నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోర్సు కో-ఆర్డినేటర్ జితేందర్‌రెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్ శైలజ, ఆఫీస్ బాయ్స్ అశోక్, కిరణ్, ముసావిర్, నసీర్, విద్యార్థులు పాల్గొన్నారు.

టీజీవో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డి.దివ్య

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : తెలంగాణ గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2018 క్యాలెండర్‌ను జిల్లా కలెక్టర్ దివ్య దేవరాజన్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. అంతకు ముందు టీజీవో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అజ్మీరా శ్యాంనాయక్, రాజేందర్ దేశ్ పాండేలు కార్యవర్గ సభ్యులతో కలిసి కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐక్యంగా ఉండి గజిటెడ్ ఆఫీసర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా లక్ష్యాలను ఎప్పటికప్పుడు ఛేదించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు సత్యనారాయణ, నాయకులు శివకుమార్, రమేశ్, ఆశన్న, ప్రభావతి, అశ్రఫ్, ఆత్మరాం, వెంకట్రావు, రమణ ఉన్నారు.


జైనథ్‌లో పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు...

టీఆర్‌టీయూ క్యాలెండర్ ఆవిష్కరణ

జైనథ్: మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో మంగళవారం టీఆర్‌టీయూ ఆధ్వర్యంలో 2018 క్యాలెండర్లను ఎంఈవో రాజశంకర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పీఆర్‌టీయూ అసోసియేట్ నాయకులు మధుసూదన్‌రావు, రవీందర్ అన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు సూర్యకాంత్, కృష్ణకుమార్, రామకృష్ణ, నర్సయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కూరగాయలు ధరలు కిలోకు (సోమవారం నాటి ధరలు)

టమాట	రూ.20
పచ్చిమిర్చి	రూ.40
వంకాయ	రూ.30
బీరకాయలు	రూ.70
బెండకాయ	రూ.50
దొండకాయ	రూ.30
కాకరకాయ	రూ.40
చిక్కుడుకాయ	రూ.50
గోరుచిక్కుడు	రూ.50
సొరకాయ	రూ.25
షిమ్లా మిర్చి	రూ.60
పత్తాగోబి (క్యాబేజీ)	రూ.20
పూగోబి	రూ.40
అల్చింతకాయ	రూ.40
క్యారెట్	రూ.40
దోసకాయ	రూ.30
వెల్లులి	రూ.60
ఉల్లిగడ్డలు	రూ.40
ఆలు	రూ.20
అల్లం	రూ.40
ఆకుకూరలు	రూ.5కి ఒక కట్ట
కొత్తిమీర	రూ.5కి కట్ట

చికెన్ ధరలు..	కిలో
బాయిలర్	120
పౌల్ట్రీ	110

ఆదిలాబాద్ నుంచి హైదరాబాద్‌కు వెళ్లే బస్సులు

సర్వీస్‌నెం.	సమయం	బస్సుపేరు
7901	4.30 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7903	7.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7935	8.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7907	9.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7909	10.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7911	11.00 (ఏఎం)	సూపర్‌లగ్జరి
7939	12.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7913	01.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7915	02.30 (పీఎం)	సూపర్‌లగ్జరి
7917	05.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7919	09.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7921	11.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7925	11.30 (పీఎం)	సూపర్‌లగ్జరి
7923	12.00 (పీఎం)	సూపర్‌లగ్జరి
7929	12.30 (ఎఎం)	సూపర్‌లగ్జరి
ఆదిలాబాద్ నుంచి ఉట్నూర్ మీదుగా హైదరాబాద్‌కు వెళ్లే బస్సుల వివరాలు		
7929	07.30(ఎఎం)	సూపర్‌లగ్జరి
7937	10.15(ఎఎం)	సూపర్‌లగ్జరి
రాజధానికి వెళ్లే ఏసీ బస్సులు ఆదిలాబాద్-హైదరాబాద్		
7943	05.30(ఎఎం)	
7960	03.00(పీఎం)	
7905	11.15(పీఎం)	
గరుడ ఏసీ బస్సు		
1142	05.00(ఏఎం)	
1138	01.30(పీఎం)	
1140	11.45(పీఎం)	
ఆదిలాబాద్ నుంచి గుంటూరుకు వెళ్లే బస్సుల వివరాలు..		
7947	02.00(పీఎం)	సూపర్‌లగ్జరి
7975	03.30(పీఎం)	సూపర్‌లగ్జరి
7951	07.00(పీఎం)	సూపర్‌లగ్జరి
ఆదిలాబాద్ నుంచి వరంగల్ వెళ్లే బస్సు వివరాలు		
7963	12.30(పీఎం)	ఎక్స్‌ప్రెస్ వయా ఉట్నూర్
7965	07.00(పీఎం)	ఎక్స్‌ప్రెస్ వయా నిర్మల్

ఎన్‌ఎంసీని ఉపసంహరించుకోవాలి

- కలెక్టరేట్ ఎదుట ఐఎంఏ ఆధ్వర్యంలో ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు

ఎదులాపురం : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టనున్న నేషనల్ మెడికల్ కౌన్సిల్ (ఎన్‌ఎమ్‌సీ) బిల్లును ఉప సంహరించుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) ఆదిలాబాద్ జిల్లా బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ ప్రకాశ్, కార్యదర్శి డాక్టర్ మనోహర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని రిమ్స్ నుంచి మెడికోలతో కలిసి మంగళవారం ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ కలెక్టర్ చౌక్ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొంది. ప్రధాన గేటు వద్ద పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న బిల్లును ఉప సంహరించుకోవాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేషనల్ మెడికల్ కౌన్సిల్ బిల్లు పార్లమెంట్‌లో పాసైతే హోమియో, ఆయుర్వేదిక్, యునానీ వైద్యులు, ఎంబీబీఎస్ చేసిన వైద్యులు రాసే మందులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమన్నారు. దీంతో అల్లోపతిలో అనుమతి ఇవ్వొద్దన్నారు. వెంటనే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న బిల్లును ఉప సంహరించుకోవాలని లేదంటే దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ దివ్యకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐఎంఏ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామల రాణి, డాక్టర్లు దత్తు, రమ, అరుణ, మహాబలేశ్వరం, రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు

గ్రాములలో	ధర
బంగారం 10 గ్రాములు	రూ.32000
వెండి 10 గ్రాములు	రూ.400

రైళ్ల వేళలు

రైలు పేరు	ఎక్కడి నుంచి ఎక్కడికి	బయల్దేరు సమయం
దీక్షభూమి ఎక్స్‌ప్రెస్	కొల్హాపూర్ టు ధన్‌బాద్	ఉ.2.05
పాట్నా ఎక్స్‌ప్రెస్	పాట్నా టు పూర	ఉ.2.10
ప్యాసింజర్	ఆదిలాబాద్ టు పర్లి	ఉ.4.00
నాందేడ్ స్పెషల్	ఆదిలాబాద్ టు నాందేడ్	ఉ.7.30
నందిగ్రామ్ ఎక్స్‌ప్రెస్	నాగ్‌పూర్ టు ముంబై	మ.1.05
ప్యాసింజర్	ఆదిలాబాద్ టు పూర	మ.3.15
కృష్ణా ఎక్స్‌ప్రెస్	ఆదిలాబాద్ టు తిరుపతి	రా.8.15
పాట్నా ఎక్స్‌ప్రెస్	పూర్ణ టు పాట్నా	రా.10.15
దీక్షభూమి ఎక్స్‌ప్రెస్	ధన్‌బాద్ టు కొల్హాపూర్	ఉ.10.00 (మంగళ)
సంత్రాగాంచి ఎక్స్‌ప్రెస్	సంత్రాగాంచి టు నాందేడ్	ఉ.2.30 (గురు)
సంత్రాగాంచి ఎక్స్‌ప్రెస్	నాందేడ్ టు సంత్రాగాంచి	ఉ.5.45 (సోమ)

రేడియోలో నేటి కార్యక్రమాలు

ఉదయం 7.15	అంబటాల్ల సంగతులు
సాయంత్రం 6.25	గిరిపదం
రాత్రి 7.15	కిసాన్‌వాణి
రాత్రి 9.20	పుస్తకంతో
రాత్రి 9.35	మనపురాణం

సినిమాలు

నటరాజ్	హలో
నటరాజ్ డీలక్స్	టైగర్ జిందాహై
మహేశ్వరి	ఎంసీఏ
గణేశ్	టు కంట్రీస్

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : ఈ రోజు పని ఒత్తిడి అధికంగా ఉంటుంది. మీ తోబుట్టువుల సహాయ, సహకారాలు అవసరమవుతాయి. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. మీ తొందరపాటు కారణంగా ఏదైనా వస్తువును పొగొట్టుకునే అవకాశముంది. మానసికంగా కృంగి పోకుండా ధైర్యంగా అడుగేయటం మంచిది. ఉద్యోగంలో ఉన్నతి సాధిస్తారు.

వృషభం : ఈ రోజు వృత్తిపరంగా అనుకూలంగా ఉంటుంది. మీ కోరిక నెరవేరటం, లక్ష్యానికి చేరువవటం జరుగుతుంది. వాయిదా పడుతున్న పనులు పూర్తవుతాయి. ఉద్యోగవిషయంలోవిదేశీయానానికి సంబంధించి శుభవార్త వింటారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. గృహ వ్యవహారాలలో బిజీగా గడుపుతారు.

మిథునం : మీ కుటుంబ సభ్యులతో కానీ, జీవిత భాగస్వామితో కానీ వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం. అనవసర వివాదాలకు తావివ్వకండి. ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. ఉదర సంబంధ లేదా మూత్ర సంబంధ అనారోగ్యం కారణంగా బాధపడతారు. అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి.

కర్కాటకం : మీ పై అధికారులతో కానీ, సహోద్యోగుల తో కానీ, స్నేహ పూర్వకంగా మెలగటం మంచిది. అనుకోని వివాదాలు జరిగే అవకాశముంటుంది. కోపానికి, ఆవేశానికి తావివ్వకండి. వాద వివాదాలకు దూరంగా ఉండండి. శివారాధన మేలు చేస్తుంది. ఆహార విషయంలో జాగ్రత్త అవస ం.

సింహం : మీ జీవిత భాగస్వామితో ఆనందంగా గడుపుతారు. మీ పిల్లలు మీ ఆనందాన్ని రెట్టింపు చేస్తారు. ప్రయాణం కానీ, దేవాలయ సందర్శన కానీ చేస్తారు. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. వ్యాపారంలో అనుకూల ఫలితాలుంటాయి.

కన్య : ఈ రోజు చాలా కాలం నుంచి వాయిదా పడుతున్న పనులు చేయటానికి అనుకూలంగా ఉంటుంది. వాటిని విజయవంతంగా పూర్తి చేయగలుగుతారు. అలాగే ఉద్యోగంలో మీ పనికి మంచి గుర్తింపు వస్తుంది. ప్రయాణాలకు సాధారణ దినం.

తుల : డబ్బు విషయంలో సామాన్యంగా ఉం టుంది. అవసరానికి తగిన డబ్బు లభించక పోవటం కానీ, పెట్టుబడుల కారణంగా నష్టపోవటం కానీ జరగవచ్చు. ఆర్థిక వ్యవహారాల్లో జాగ్రత్త అవసరం. వ్యాపార లావాదేవీలకు అనువైన దినం కాదు. ఏ నిర్ణయమైనా ఆలోచించి తీసుకోవడం మంచిది.

వృశ్చికం : ఆరోగ్యం సామాన్యంగా ఉంటుంది. ఉదర లేదా ఛాతి సంబంధ సమస్యలు ఉండే అవకాశముంది. అలాగే మీ కుటుంబ సభ్యుల లేదా బంధువుల ఆరోగ్యం కూడా మీ ఆందోళనకు కారణమవుతుంది. నీరు, ఆహారం విషయంలో జాగ్రత్త అవసరం. గర్వానికి, అహంకారానికి తావివ్వకండి

ధనుస్సు : ఆర్థికంగా చాలా అనుకూలంచే దినం. రావలసిన బకాయిలు రావటమే కాకుండా మీరు తీర్చవలసిన బాకీలు కూడా తీర్చగలుగుతారు. అనుకొనీ డబ్బు కానీ, చేపట్టిన పనిలో విజయం కానీ వరిస్తుంది. ఉద్యోగ విషయంలో శుభవార్త విం టారు. అలాగే ఇతరులతో వ్యవహరించేప్పుడు జాగ్రత్త అవసరం.

మకరం : చేపట్టిన పనులు వాయిదా పడటం కానీ, అనుకోని అడ్డంకులు రావటం కానీ జరగవచ్చు. ఇది కేవలం తాత్కాలికమే కాబట్టి పట్టువదలక ప్రయత్నించండి.. విజయం మీ స్వంతమవుతుంది. పని ఒత్తిడి కారణంగా స్వల్ప అనారోగ్యానికి గురయ్యే అవకాశముంటుంది. తగిన విశ్రాంతి తీసుకోవటం మంచిది. కుటుంబ సభ్యుల కోసం డబ్బు ఖర్చు చేస్తారు.

కుంభం : ఈ రోజు దూర ప్రదేశం నుంచి ఒక శుభ వార్త వింటారు. మీరు చేసిన పనికి మంచి గుర్తింపు లభిస్తుంది. పై అధికారుల నుంచి ప్రశంసలు అందుకుంటారు. ప్రయాణం చేసే అవకాశముంటుంది. బంధువులను కలుసుకుంటారు.

మీనం : ఈ రోజు ఆరోగ్యం విషయంలో కొంచెం శ్రద్ధ అవసరం. నేత్ర సంబంధ మైన సమస్యలు కానీ, ఎలర్జీ బారిన కానీ పడే అవకాశముంటుంది. అలాగే మానసికంగా ఏదో తెలియని ఒత్తిడిని ఫీల్ అవుతారు. ఆర్థిక విషయాలలో కూడా కొంత జాగ్రత్త అవసరం. డబ్బు ఎక్కువ దగ్గర పెట్టుకుని ప్రయాణం చేయకండి.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్
11.00, 2.15, 5.45, 9.15
Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం
(ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ
2K ప్రొజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ -నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల- సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50

PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI EXTREME టివోళి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM

MULTIPLEX VIJAYA LAKSHMI విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN GPR MULTIPLEX జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM

Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM

ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN SHAH SHAHENSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00

గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సన్‌షైన్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00

పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్- పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00

గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00

రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

■టీఆర్ఎస్ మండల కన్వీనర్ రుక్మణ్ సింగ్ ■ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



బోథ్‌లో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు

బోథ్, నమస్తే తెలంగాణ: రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని బోథ్ టీఆర్ఎస్ మండల కన్వీనర్ ఎస్ రుక్మణ్‌సింగ్ అన్నారు. మంగళవారం బోథ్ మార్కెట్ కమిటీ కార్యాలయ ఆవరణలో కేసీఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వ్యవసాయ రంగానికి 24 గంటల నిరంతరం కరెంట్ అందిచడంపై హర్షం వ్యక్తం చేశారు. రైతుల రుణమాఫీ, సబ్సిడీపై విత్తనాలు, ఎరువుల పంపిణీ , వచ్చే యాసంగి నుంచి ఎకరానికి రూ 4 వేలు పెట్టుబడి కోసం వంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత టీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్న రాష్ట్రంగా దేశంలోనే గుర్తింపు పొందిందన్నారు. రైతుల తరపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు గంగుల మల్లేష్, డీ నారాయణరెడ్డి, ఎన్ జగన్‌మోహన్‌రెడ్డి, పూంద్రు గంగారెడ్డి, సోలంకి సత్యనారాయణ, తాహెర్‌బిన్‌సలాం, ఆర్ దేవన్న, కేంద్రె లక్ష్మీకాంత్, సీ నర్సింహరెడ్డి, మల్లెపూల సుభాష్, రఫీ, జ్ఞానేశ్వర్, ఆనంద్, రైతులు మల్లెపూల లింగారెడ్డి, మేర్గు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర గిరిజన మంత్రితో అల్లోల భేటీ

నిర్మల్, నమస్తే తెలంగాణ: రాష్ట్ర దేవాదాయ, గృహ, న్యాయశాఖల మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి మంగళవారం ఢిల్లీకి వెళ్లారు. కేంద్ర గిరిజన సంక్షేమ మంత్రి జ్యూవల్ ఓరామ్‌ని కలిశారు. ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి వేణుగోపాలచారి, ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు గొడం నగేశ్, రాష్ట్రానికి చెందిన మంత్రులు సీతారాంనాయక్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కేంద్ర మంత్రిని కలిశారు. ఉత్తర తెలంగాణ జిల్లాలతో పాటు దేశం నలుమూలాల నుంచి భక్తులు తరలి వచ్చే మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కేంద్ర మంత్రిని కోరారు. గిరిజన కుంభమేళాగా ప్రసిద్ధిగాంచిన ఈ పండుగకు ఆసియా ఖండంలోనే అతిపెద్ద ట్రైబల్ ఫెస్టివల్‌గా పేరుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. తెలంగాణ, జార్ఖండ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, చత్తీస్‌గఢ్, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి ఈయేడు కోటికి పైగా భక్తులు జాతరకు వచ్చే అవకాశం ఉ న్నందున మేడారం జాతరను జాతీయ పండుగగా గుర్తించాలని కోరారు.



కేంద్రమంత్రితో మాట్లాడుతున్న మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఎంపీ నగేశ్, వేణుగోపాలచారి

అలాగే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎక్కువగా ఉన్న ఆదిమ గిరిజనులు, ఇతర గిరిజనుల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రిని కోరారు.

12లోపు జాతర ఏర్పాట్లను పూర్తి చేయాలి

శిక్షణ కలెక్టర్ గోపి



ఏర్పాట్ల ప్రాంతాన్ని పరిశీలిస్తున్న శిక్షణ కలెక్టర్ గోపి

ఇంద్రవెల్లి : నాగోబా జాతరను పురస్కరించుకొని ఆయా శాఖల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులతో పాటు ఏర్పాట్ల పనులను ఈ నెల 12లోపు పూర్తిచేయాలని శిక్షణ కలెక్టర్ గోపి అన్నారు. మంగళవారం మండలంలోని కెస్లాపూర్ నాగోబా ఆలయ ఆవరణలో జరుగుతున్న జాతర ఏర్పాట్లతోపాటు అభివృద్ధి పనుల ను మండల అధికారులతో కలసి పరిశీలించారు. జాతరలో ఏర్పాటు చేసే త్రైబజార్ స్థలంతోపాటు ప్రభుత్వ ఆయా శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే స్టాళ్ల స్థలాన్ని, క్రీడా మైదానం, దర్బార్ ప్రాంతం, గోవాడ్ ప్రాంతంలోని పరిసరాలను పరిశీలించారు. ఏ ప్రాంతంలో ఏ ఏర్పాట్లు చేయాలనేది మెస్రం వంశీయులను అడిగితెలుసుకున్నారు. నాగోబా జాతరలో చేపట్టే ఏర్పాట్లతోపాటు భక్తులకు కల్పించే సౌకర్యాలపై పూర్తివివరాలతో కూడిన ప్రణాళికను తయారు చేసి అందించాలని అధికారులకు ఆదేశించారు. ఏర్పాట్లపై ఇంజినీరింగ్ శాఖ అధికారులు ఇచ్చిన ప్రణాళికను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాలమేరకు ఏర్పాట్ల పనులు చేయాలన్నారు. శాఖలవారిగా చేపట్టే ఏర్పాట్లతోపాటు కల్పించే సౌకర్యాలు, జరుగుతున్న వివిధ రకాల పనులను ఈ నెల 12లోపు పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా మండల తహసీల్దార్‌తోపాటు ఎంపీడీవో ప్రత్యేక శ్రద్ధ వహించి మండలస్థాయిలోని అధికారులతో సమన్వయంగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఉట్నూర్ ఆర్‌డీవో జగదీశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ శివ్‌రాజ్, ఎంపీడీవో రమాకాంత్, పీఆర్ డీఈ శైలేందర్, ఐటీడీఏ డీఈ తానాజీ, మెస్రం వంశీయులు పీఠాదిపతి మెస్రం వెంకట్‌రావ్, సర్పంచి మెస్రం నాగ్‌నాథ్, ఆలయ కమిటీ చైర్మన్ మెస్రం ఆనందర్‌రావ్, మెస్రం వంశీయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన టీడీడీసీ చైర్మన్

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ సంస్థ చైర్మన్ లోక భూమారెడ్డి మంగళవారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైద రాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ స ందర్భంగా సంస్థ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఆయన వెంట టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు..

సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న చైర్మన్



సీఆర్‌టీల వేతనాలు విడుదల చేయాలి

బేల: గిరిజన ఆశ్రమ పాఠశాలలో పని చేస్తున్న సీఆర్‌టీల రెండు నెలల వేతనాలను విడుదల చేయాలని ఏసీఆర్‌టీఏ సంఘం అధ్యక్షుడు ఆడె సంతోష్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేతనాలు రాక ఇబ్బందులతో సతమతమవుతున్నామన్నారు. ఐటీడీఏలో తగినంత నిధులు ఉన్నప్పటికి అధికారుల అలసత్వంతో కాలయాపన చేస్తున్నారని పేర్కొన్నారు. పదో పీఆర్సీ ప్రకారం 50శాతం పెరిగిన వేతనాలను ఇప్పటి వరకు రాలేదన్నారు. ఈ విషయమై అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్లిన స్పందన కరువైందన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయుల స్థానంలో అర్హత గల ఆదివాసీ నిరుద్యోగులను సీఆర్‌టీలుగా నియమిస్తే విద్యార్థులతో ఆదివాసీ నిరుద్యోగులకు న్యాయం చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సీఆర్‌టీల వేతనాలు విడుదల చేసి పదో పీఆర్సీని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఏసీఆర్‌టీఏ ప్రధాన కార్యదర్శి వినోద్, సీఆర్‌టీలు బాలాజీ, శ్యాంసుందర్, అనిల్, విఠల్, గంగాధర్, మహేందర్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

ఖానాపూర్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రి

తెలంగాణ చౌక్ : టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి జోగు రామన్న పార్టీ కార్యకర్తలకు, నాయకులకు సూచించారు. జిల్లా కేంద్రంలోని ఖానాపూర్‌లో మంగళవారం పార్టీ కార్యాలయాన్ని మంత్రి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏర్పడిన మూడున్నరేళ్లలో పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిందని, వాటిని ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని గుర్తు చేశారు. ముఖ్యంగా కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. నిరక్షరాస్యులకు తెలియకపోతే ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు సహాయ పడాలన్నారు. పట్టణంలో ప్రజలకు ఏవైనా సమస్యలుంటే నాయకులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని, ఎలాంటి సమస్యలున్నా నేరుగా తన దృష్టికి తీసుకు రావాలన్నారు. అనంతరం ఇటీవల ఏసీఎల్ క్రికెట్ కప్‌ను సొంతం చేసుకున్న క్రీడాకారులను మంత్రి శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ సాజీదొద్దీన్, ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరె రాజన్న, మీడియా సెల్ జిల్లా అధ్యక్షుడు అడ్డి భోజారెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, కౌన్సిలర్లు జహీర్ రంజాని, శ్రీదేవి, మావల సర్పంచి ఉష్కం రఘుపతి, వార్డు ఇన్‌చార్జి, పార్టీ కార్యాలయ ఇన్‌చార్జి మక్బుల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరంతర విద్యుత్తు..
దేశానికే ఆదర్శం

- విద్యుత్తు ఆదా కోసం రాయితీపై ఎల్ ఈడీ బల్బులు
- రాష్ట్ర మంత్రి జోగురామన్న
- రైతు బజార్‌లో ఎల్ ఈడీ బల్బుల ఆవిష్కరణ


ఎల్ ఈడీ బల్బులను ప్రారంభిస్తున్న మంత్రి జోగురామన్న

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : రాష్ట్రంలో నిరంతర విద్యుత్తు సరఫరా దేశానికే ఆదర్శమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి జోగు రామన్న అన్నారు. మంగళవారం రైతు బజార్‌లో రాయితీపై అందజేస్తున్న ఎల్‌ఈడీ బల్బులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కాని విధంగా టీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయ రంగానికి నిరంతర విద్యుత్తు సరఫరాను ప్రారంభించిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయ రంగంపైనే ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారని ఈ నిరంతర విద్యుత్ సరఫరా ద్వారా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందన్నారు. యాసంగిలో సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. నూతన సంవత్సరంలో నిరంతర విద్యుత్తు సరఫరాను ప్రారంభించగా.. విద్యుత్ ఆదా కోసం రాయితీపై ఎల్‌ఈడీ బల్బులను రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తోందన్నారు. రూ.120కి ఒక ఎల్ ఈడీ బల్బు బయట మార్కెట్‌లో ధర ఉండగా.. రాయితీపై రూ.65కే అందజేస్తున్నారన్నారు. ప్రజలు ఇండ్లలో విద్యుత్ ఆదా కోసం ఎల్‌ఈడీ బల్బులనే అమర్చుకోవాలని సూచించారు. ప్రస్తుతం నిరంతర విద్యుత్తు సరఫరా అవుతున్నందున రైతులు ఇక ఆటో స్టార్టర్లను తీసివేసి విద్యుత్తును ఆదా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరె రాజన్న, మార్కెటింగ్ ఏడీ శ్రీనివాస్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సయ్యద్ సాజిదొద్దీన్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు రంగినేని శ్రీనివాస్, టీఎస్ రెడ్‌కో జిల్లా మేనేజర్ శ్రీనివాస్, నాయకులు తల్లెల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

25 సార్లు రక్తదానం చేశా : మంత్రి

తెలంగాణ చౌక్: ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ఆపదలో ఉన్న సాటి మనిషి ప్రాణాలు కాపాడాలని మంత్రి జోగు రామన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని మసూద్ చౌక్‌లో బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. సామాజిక సేవ చేస్తున్న సొసైటీ సభ్యులను ప్రశంసించారు. సొసైటీ సభ్యులను, సామాజిక కార్యకర్తలను, రక్తదాతలకు శాలువా కప్పి సన్మానించారు. అనంతరం మంత్రి రామన్న మాట్లాడుతూ.. సేవా గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. కొందరిలో రక్తదానం చేస్తే ఆరోగ్యం పాడవుతుందనే అభిప్రాయం ఉందని, రక్తం ఇస్తే కొత్త రక్తం పుట్టుకొచ్చి మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, అధికారులు రక్తదానానికి ముందుకు వస్తే ప్రజలకు ఆదర్శంగా ఉంటుందన్నారు. త్వరలో తాను రక్తదానం విషయమై అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు, స్వచ్ఛంద సంస్థలకు, ప్రజా సంఘాలకు లేఖ రాస్తానని అన్నారు. రక్తదాన శిబిరం సందర్భంగా మంత్రి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. అందరి లాగే తన తల్లి కూడా రక్తం ఇస్తే ఎక్కడ ఆరోగ్యం పాడవుతుందోనని కోప్పడేదని తెలిపారు.



ఆమెకు చెప్పకుండా చాలా సార్లు రక్తదానం చేశానన్నారు. 2004 సంవత్సరం వరకు 25 సార్లు రక్తదానం చేశానన్నారు. హైదరాబాద్‌లో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో రక్తం ఇచ్చేందుకు సిద్ధమైన సమయంలో వైద్యులు పరీక్ష చేసి కొంచెం బీపీ ఎక్కువగా ఉందని, రక్తదానం చేయొద్దని సూచించడంతో ఇవ్వడం మానేశానన్నారు. సొసైటీ ఆధ్వర్యంలో 90 సార్లు రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు సొసైటీ ప్రెసిడెంట్ అజీజ్‌ను అభినందించారు. కార్యక్రమంలో ప్రముఖ హోమియో వైద్యుడు కాడిగిరి రవి కిరణ్ యాదవ్, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలూరి గోవర్ధన్‌రెడ్డి, టీఆర్ఎస్ మీడియా సెల్ ఇన్‌చార్జి అడ్డి భోజారెడ్డి, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఆరె రాజన్న, ఐసీడీఎస్ ఆర్గనైజర్ కస్తాల ప్రేమల, జోగు ఫౌండేషన్ అధ్యక్షుడు జోగు ప్రేమేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండారి సతీశ్, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రావుత్ మనోహర్, రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ అశోక్, డాక్టర్ బిశ్వాస్, శశికళ చౌహాన్, కిరణ్ యాదవ్, మసూద్ పాల్గొన్నారు.

రక్తదాతను అభినందిస్తున్న మంత్రి రామన్న

మాల సంక్షేమ సంఘానికి మూడెకరాల భూమి

- సంఘం క్యాలెండర్ ఆవిష్కరించిన మంత్రి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి జోగురామన్న

ఆదిలాబాద్ అర్బన్, నమస్తే తెలంగాణ : అన్ని కులాలకు సంఘ భవనాల నిర్మాణానికి స్థలంతో పాటు నిధులను కేటాయించామని మంత్రి జోగురామన్న అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్టీయూ భవనంలో మాల సంక్షేమ సంఘం క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మాల సంక్షేమ సంఘానికి కూడా స్థలంతో పాటు నిధులను కేటాయించి త్వరలో భవన నిర్మాణానికి పనులు ప్రారంభిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ దళిత బస్తీ పథకం ద్వారా మూడెకరాల భూమిని అందజేస్తామన్నారు. ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల ఐసీడీఎస్ కార్య నిర్వాహకురాలు కస్తాల ప్రేమల, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రావుత్ మనోహర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఆరె రాజన్న, మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మెట్టు ప్రహ్లాద్, గౌరవ అధ్యక్షుడు బేర దేవన్న, ప్రధాన కార్యదర్శి సూరం భగవాండ్లు, కోశాధికారి అల్లూరి భూమన్న, ఉపాధ్యక్షుడు మెట్టే కిరణ్‌కుమార్, కొప్పుల రమేశ్, ఉపాధ్యక్షుడు కుర్మె లక్ష్మణ్, సంయుక్త కార్యదర్శి దేవిదాస్, టీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.